01ATP29F_01ATP29F.qxd 29-07-2025 PM 11:45 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 30 జూలై 2025 పేజీలు : 04


# భారీ దోపిడీకి బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యమే కారణం..!





బ్యాంకు అధికారులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

❖ 11 కేజీల 400 గ్రాముల బంగారు ఆభరణాలు చోరీ

❖ ఎస్.బి.ఐ.లో మొత్తం 10 కోట్లకు లెక్కలు

**హిందూపురం జులై 29 ప్రభాతవార్త**

దేశవ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్న హిందూపురం తూముకుంట లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దోపిడీ ఘటనలో మొత్తం బంగారు ఆభరణాలు 11 కేజీల 400 గ్రాములు చోరీ గుర్తైనట్లు బ్యాంక్ అధికారులు లెక్కలు తేల్చారు. వీటి విలువ 13 కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. అదే విధంగా నగదు రూ 37.92 లక్షలు దొంగలు ఎత్తుకెళ్లారు. దోపిడీ ఘటన సమాచారం వచ్చినప్పటి నుంచి రెండు రోజులుగా బ్యాంకు వద్ద డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగిస్తున్నారు. కుదవపెట్టిన బంగారు ఆభరణాలు ఒక్కోటి ఒక్కో క్యారెట్ టచ్ లు ఉంటాయని కావున బంగారు ఆభరణాలు విలువ రూ. 9.57 కోట్లు ఉండవచ్చని ఎఫ్ఐఆర్ లో నమోదు చేశారు. బ్యాంకు వద్ద మంగళవారం డిఎస్పి విలేకరులతో మాట్లాడుతూ సేఫ్ లాకర్ లో ఉంచిన భారీ నగదు బంగారు ఆభరణాలు చోరీ చేసిన దుండగులు లాకర్ దిగువ భాగంలో ఉన్న మరో పెట్టెను తెరిచేందుకు విఫల యత్నం చేశారని చెప్పారు. గ్యాస్ కట్టర్ తో దానిని తెరిచేందుకు ప్రయత్నించిన అది అందకపోవడంతో ఫలితం వారికి దక్కలేదన్నారు. దీనివల్ల ఈ లాకర్లో ఉన్న మరో 10 కేజీల బంగారం చోరీకి గురికాకుండా కాపాడబడిందని చెప్పారు. ఇదిలా ఉండగా దోపిడీ కావడానికి బ్యాంక్ అధికారుల నిర్లక్ష్మే కారణమని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రెండు నెలల కిందట సిఐ బ్యాంకు ను పరిశీలించినప్పుడు డైనింగ్ హాల్ కు అనుకుని ఉన్న కిటికీని భద్రత దృష్ట్యా మూసివేసి గోడ కట్టాలని సూచించారు. ఆ కిటికీలోంచి దొంగలు సునాయాసంగా బ్యాంకులో చొరబడే ప్రమాదం ఉందని సిఐ హెచ్చరించారు. అయినప్పటికీ బ్యాంక్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఘటన జరిగింది. అంతేకాకుండా నాలుగేళ్లుగా సెక్యూరిటీ గార్డును నియమించకపోవడం గమనార్హం. కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు ఆనుకొని ఉన్న ఈ బ్యాంకులో నిత్యం లక్షలాది రూపాయల లావాదేవీలు జరుగుతుంటాయి. నిర్ణీత పరిధి దాటిన తర్వాత హిందూపురంలోని ఎస్.బి.ఐ. మెయిన్ బ్రాంచ్ కు బంగారం, నగదు తరలించి అక్కడ డిపాజిట్ చేసి ఉంటే ఇంత భారీ మొత్తంలో దొంగతనం జరిగి ఉండేది కాదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**దోపిడీ దొంగలను త్వరలోనే పట్టుకుంటాం :**

జిల్లా ఎస్పి - దోపిడీ జరిగిన ఘటనా స్థలిని ఎస్పి రత్న సాయంత్రం పరిశీలించారు. విచారణ వేగవంతం చేయాలని పోలీసు అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. దోపిడీకి పాల్పడిన వారిని త్వరలోనే పట్టుకుంటామని స్పష్టం చేశారు.

# గుంతకల్లు కేంద్రంగా కిడ్నీ స్మగ్లింగ్..

- విశాఖ పోలీసుల అదుపులో గుంతకల్లు కిడ్నీ స్మగ్లర్ హనీఫ్
- సామాన్య పేదప్రజలే టార్గెట్.. - బడాబాబుల నుండి ఒక్కో కిడ్నీకి లక్షలాది రూపాయలు వసూళ్లు..



గుంతకల్లుకు చెందిన కిడ్నీ స్మగ్లర్ హనీఫ్ అలియాస్ కిడ్నీ సర్జన్ డాక్టర్.ఆనంద్

**అనంతపురం , జూలై 29 ప్రభాతవార్త బ్యూరో**

పేద, మధ్య ప్రజల పేదరికాన్ని ఆసరాగా చేసుకొని అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన హనీఫ్ అనే వ్యక్తి కిడ్నీ రాకెట్‌ను నిర్వహిస్తున్నట్లు తాజాగా జరుగుతున్న పరిణామాలను బట్టి తెలుస్తోంది. నిందితుడిని ఇటీవల విశాఖపట్నం 4వ.టౌన్ పోలీసు స్థానిక పోలీసుల సహకారంతో అరెస్టుచేసి తదుపరి విచారణ నిమిత్తం గుంతకల్లు నుంచి విశాఖపట్నం తీసుకెళ్ళినట్లు పోలీసు వర్గాల సమాచారం.

వివరాల్లోకి వెళితే...

అనంతపురం జిల్లా గుంతకల్లుకు చెందిన సయ్యద్ హనీఫ్ షాను కిడ్నీ డోనర్స్ పేరిట ఫేస్ బుక్ లో ఫేక్ ఐడి క్రియేట్ చేసి, " నాలుగు కిడ్నీలు సిద్ధంగా ఉన్నాయి. కావసిన వారు సంప్రదించగలరు.." పేరిట వాట్సాప్ గ్రూప్ లలో ప్రకటనలిస్తు పేద,మధ్య తరగతి ప్రజలకు ఆకర్షిస్తూ.. వైజాగ్ కు చెందిన కిడ్నీ సర్జన్ డాక్టర్.ఆనంద్ గా మారుపేరు తో చెలామణి అవుతూ వచ్చారు.ఈయన 2016లో మహబూబ్ నగర్ జిల్లా పోలీసులకు పట్టుబడి శిక్ష అనుభవించాడు అని సమాచారం. అనంతపురం జిల్లా గుంతకల్లు వాసి సయ్యద్ హనీఫ్ షాను. తాజాగా విశాఖపట్నానికి చెందిన ఓ హోటల్లో కిడ్నీ విక్రయాలపై తర్జనభర్జనలు జరుగుతుండగా విషయం తెలుసుకున్న సదరు హోటల్ వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో రంగంలోకి దిగిన విశాఖపట్నం 4వ పట్టణ పోలీసులు ప్రాథమిక విచారణ అనంతరం అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణం బెంచికొట్టాల మీసేవ వేనుక ప్రాంతంలో నివసిస్తున్న సయ్యద్ హనీఫ్ షానును అరెస్టుచేసి తదుపరి విచారణ నిమిత్తం విశాఖపట్నం తీసుకెళ్లినట్లు తెలియవచ్చింది. ఇదిలా ఉండగా, బడా బాబుల నుంచి ఒక్కో కిడ్నీకి రూ.5060 లక్షలతో బేరసారాలు సాగించి బాధితులకు 10 లక్షల రూపాయలు చేతిలో పెట్టి, మిగిలిన 5040 లక్షల రూపాయలను హనీఫ్ తీసుకుంటున్నట్లు బలమైన ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇతని ఫోన్ ను స్వాధీనం చేసుకుని కిడ్నీ కావాలని ఎవరెవరు అడిగారు. ఎంతమందికతో ఇతను కిడ్నీలు కొనుగోలు చేసి విక్రయించాడు, ఇతనితో ఎవరెవరికి సంబంధాలు ఉన్నాయి, వారి వారి నెంబర్ లకు, బ్యాంకు ఖాతాలలో ఎవరెవరు ఎప్పుడెప్పుడు ఎంత ఎంత అమౌంట్ వేశారు. వంటి కీలక ప్రశ్నలతో విచారణ చేస్తున్నట్లు సమాచారం.

# విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం పెద్దపీట

**విద్యార్థులు ఇష్టపడి చదవాలి : రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**



మాట్లాడుతున్న మంత్రి సవిత

**బుక్కపట్నం, జూలై 29, ప్రభాతవార్త**

విద్యా వ్యవస్థకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో విద్యా వ్యవస్థను జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని రాష్ట్ర బీసీ చేనేత సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డిలు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహాన్ని మంత్రి, ఎమ్మెల్యేలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ ను పూర్తిగా గాలికి వదిలివేయడంతో విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి రాగానే విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవ తీసుకొని విద్యకు అత్యంత పెద్దపీటవేశారని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలోనే కాకుండా ప్రభుత్వ వసతిగృహాల్లోన మౌలిక వసతులు కల్పించి విద్యార్థుల సంక్షేమం కోసం ప్రత్యేక దృష్టి సాధించారన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల సంక్షేమ అభివృద్ధికి ప్రభుత్వం అధిక బడ్జెట్ కేటాయించి ఆ వర్గాలను ఆర్థికంగా ఆదుకుంటుందని తెలిపారు. విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అన్ని విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పిస్తోందని దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యలో పోటీపడి రాణించాలని విద్యార్థులకు సూచించారు. విద్యా తోనే ప్రతి ఒక్కరికి సమాజంలో గౌరవం లభిస్తుందని , ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ దేశంలోనే అన్ని రాష్ట్రాల్లో కంటే ఆంధ్రప్రదేశ్లో విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని పేర్కొన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అత్యధిక నిధులు పిల్లల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సుమారు 8700 కోట్లు తల్లి ఖాతాలో ఈ నిధులు జమా చేసిందని ఎమ్మెల్యే పల్లె సింధూర విద్యార్థులకు వెల్లడించారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీపడాలని బాలికలు అత్యంత ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. మండల కేంద్రంలో బీసీ వెల్ఫేర్ తరపున ప్రభుత్వ బిసి వసతి గృహాన్ని మంజూరు చేయాలని అంతేగాకుండా మహాత్మా గాంధీ పూలే వసతి గృహాన్ని నిధులు మంజూరు చేయాలని కోరారు. మహాత్మా జ్యోతి రావు పూలే రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి నిధులు మంజరైలా చూస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రాజేంద్ర రెడ్డి, బీసీ వార్డెన్ లలిత, మండల కన్వీనర్ మల్లి రెడ్డి , టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, నాయకులు పెద్దరాసు సుబ్రమణ్యం, మాజీ సర్పంచ్ సాకే యశోద, గంగాధర్ , వెంకట రాముడు, మాజీ ఎంపీపీ బాలు, లావణ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# వాలి గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీని పరిశీలించిన జిల్లా పరిశ్రమల కేంద్ర అధికారులు

**మహిళలకు ఉపాధి పై జీవానంద రెడ్డిని అభినందించిన అధికారులు**





వాలి గ్రీన్ గార్మెంట్ ఇండస్ట్రీని పరిశీలిస్తున్న జిల్లా పరిశ్రమల కేంద్ర అధికారులు

**అనంతపురం, జులై 29, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా గుంతకల్ నియోజవర్గం పామిడి మండలం గజరంపల్లి గ్రామంలోని వాలి గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమను జిల్లా పరిశ్రమల కేంద్ర శాఖ ఉన్నతాధికారులు మంగళవారం పరిశీలించారు. పరిశ్రమ అభివృద్ధి, ఉపాధి అవకాశాల సద్వినియోగం, మహిళల శిక్షణ కార్యక్రమాలపై వారు సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ పరిశ్రమను స్థాపించిన గుంటకల్ నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, వ్యాలీ గ్రీన్ అధినేత, పి.జె.ఆర్. సోషల్ సర్వీస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక అభివృద్ధి కి దోహదం కావాలన్న సంకల్పంతో ఈ పరిశ్రమను ప్రారంభించామన్నారు ఇప్పటివరకు 1000 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. అదేవిధంగా 4000 మందికి మహిళలకు ఉచిత శిక్షణ ఇప్పిస్తూ శిక్షణ పీరియడ్లో ఒక్కొక్కరికి ఐదువేల రూపాయల వరకు స్టైఫండ్ కూడా ఏర్పాటు చేశామన్నారు అంతేకాకుండా హిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ, శిక్షణ ఇప్పిస్తున్న వారికి అందరికీ భోజన వసతులు కూడా ఏర్పాటు చేస్తామని అధికారులకు తెలిపారు. పశ్చిమ రాయలసీమ లాంటి వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ద్వారా నిరుద్యోగ సమస్యకు స్థిర పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిశీలనలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సి. శ్రీనివాస్ యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ కె. రాజశేఖర్ రెడ్డి, ఐపీవో భువనేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు. పరిశ్రమలోని మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాల పనితీరును వారు పరిశీలించారు. స్థానిక మహిళలు పరిశ్రమలో పనిచేస్తూ తమ కుటుంబాలను ఆదుకుంటున్న తీరును అధికారులు అభినందించారు. ప్రాంతీయ అభివృద్ధికి వాలి గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమ ఒక దృఢమైన ఉదాహరణగా నిలుస్తోందని వారు పేర్కొన్నారు.

# రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

**- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి స్వాగతం పలుకుతున్న నాయకులు



పథకాల గురించి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**యల్లనూరు, జూలై 29 ప్రభాతవార్త**

రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని జంగంపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యేకు సర్పంచు కుళ్లాయప్పనాయుడు. అనిల్ పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడం జరిగిందని, ఇటీవల తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంత మంది పిల్లలు వుంటే అంత మందికి డబ్బులు పడ్డాయని, అలాగే ఉచిత సిలిండర్లు అందచేస్తున్నామన్నారు. ఆగస్టులో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దొడ్లో రామాంజినేయులు, క్లస్టర్ ఇన్‌చార్జ చంద్రశేఖర్‌నాయుడు, టిడిపి నాయకులు రామకృష్ణారెడ్డి, రమణారెడ్డి, రవీంద్రారెడ్డి, వేణుగోపాల్‌నాయుడు, దొడ్లో సుబ్బారాయుడు, పాపానాయుడు, దివాకర్, జగన్, వీరభూషణ్, మనోహర్. తదితరులు పాల్గొన్నారు.

# బలోపేతమే లక్షంగా నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ పర్యటన



బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్

**అనంతపురం సిటీ జులై 29, ప్రభాతవార్త**

పార్టీ బలోపేతమే లక్షంగా నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ బుధవారం జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం విజయవంతం చేసేందుకు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు.భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా చేపట్టిన పిఎన్ మాధవ్ మొదటిసారి జిల్లా పర్యటనలో భాగంగా ఉదయం 6.30 గం. నుంచి నగరంలో సాయంకాలం 8.00 గం.వరకు వివిధ కార్యక్రమాల్లో వారు పాల్గొననున్నారు .అందులో భాగంగా ఉదయం 8.00 గం.లకు నుంచి 9.00 గం.ల వరకు చాయ్ పే చర్చ కార్యక్రమంలో పాల్గొననున్నారు.అనంతరం ఉ, 10 గం, జిల్లా వాసి ప్రముఖ స్వాతంత్ర సమరయోధుని యర్రమల్ల కొండప్ప విగ్రహానికి పులా మాల వేసి ఉ 10.30 గం. జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల శోభాయాత్ర స్థానిక కృష్ణ కళామందిరం నుంచి లలితా కళా పరిషత్ వరకు శోభ యాత్రలో పాల్గొని అనంతరం లలితా కళా పరిషత్ ఫంక్షన్ హాల్ లో జరిగే కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిచనున్నారు.సాయంత్రం 4గం.లకు విలేకరులతో చిట్ చాట్ నిర్వహించి, సాయంత్రం.6గం.లకు అలెగ్జాండర్ ఫంక్షన్ హాల్ లో మేధావుల సదస్సు కార్యక్రమం పాల్గొని రాత్రి 8 గం,లకుభోజనం తదనంతరం సత్యసాయి జిల్లా కు వెళతారని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి లు పేర్కొన్నారు. కాగా రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన నేపద్యంలో నగరంలో పెద్ద ఎత్తున కాషాయ జెండాలను ఏర్పాటు చేశారు.

# ప్రైవేట్‌లో అడ్మిషన్లు తగ్గాయి...ప్రభుత్వ పాఠశాలల్లో పెరిగాయ్...!

- ఆకట్టుకున్న కూటమి ప్రభుత్వ పథకాలు - ఆర్థిక భారాన్ని తగ్గించుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు




**అనంతపురం న్యూటౌన్, జూలై 29 ప్రభాతవార్త**

ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను పెంచడానికి కూటమి ప్రభుత ్వం ప్రవేశపెట్టిన పథకాలు సత్ఫలితాన్ని ఇచ్చాయి. అందులో భాగంగా ప్రభుత్వం విద్యా ప్రమాణాలను కూడా మెరుగుపరిచి, సౌకర్యాలను కల్పించడంతో ఈ ఎడాది ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే అడ్మిషన్లు పెరిగాయి.

అనంతపురం జిల్లాలో ప్రభుత్వ 1766, ప్రైవేట్ 765 పాఠశాలలున్నాయి. 2025-26 విద్యా సంవత్సరంలో 1వ తరగతి నుండి పదో తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలల్లో 1,71,277 అడ్మిషన్లు జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 1,91,563 అడ్మిషన్లు జరిగాయి. ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతిలో 89.76 శాతం, 2,3,4,5,6,7,8 తరగతులలో వంద శాతానికి పైగా, 9వ తరగతిలో 99.2 శాతం, పదో తరగతిలో 99.93 శాతం మొత్తం అడ్మిషన్లు జరిగాయి. ప్రైవేట్ పాఠశాలల్లో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 20,286 అడ్మిషన్లు పెరిగాయి.

**ఆకట్టుకున్న కూటమి ప్రభుత్వ పథకాలు :**

గత ప్రభుత్వం జగనన్న అమ్మఒడి పథకం ద్వారా ఒక ఇంట్లో ఒక విద్యార్థికి మాత్రమే పథకం వర్తించేలా నిబంధన పెట్టడం జరిగింది. కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్‌సిక్స్ పథకాలలో భాగంగా తల్లికివందనం పథకాన్ని ప్రారంభించి ఒక ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అందరికి ఆ పథకం వర్తింపు చేయడం వలన తల్లిదండ్రులు హర ్షం వ్యక్తం చేస్తూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం జరిగింది. అంతే కాకుండా సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ పేరుతో ఉచితంగా విద్యాసామాగ్రి (నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, బ్యాగు, యూనిఫాం, షూ, బెల్టు, డిస్టరీస్) తదితర విద్యా సామాగ్రిని పాఠశాలలు విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి సన్నబియ్యం సరఫరా చేయడం జరిగింది. 628 మోడల్ ప్రాథమిక పాఠశాలలను ఏర్పాటు చేసి, ఒక తరగతికి ఒక టీచర్‌ను నియమించడం జరిగింది. పాఠశాలలను ఉన్నతీకరణ చేయడం జరిగింది. అంతే కాకుండా రూ.కోట్లాది రుపాయిలను ఖర్చు చేసి కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగుపరడం జరిగింది. అంతే కాకుండా విద్యా ప్రమాణాలను కూడా పెంచడం జరిగింది. ఇలా అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేయడం వలన తల్లిదండ్రులు ఆకర్షితులై తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించి ఆర్థికంగా ఉపసమనం పొందుతున్నారు.

**అడ్మిషన్లు పెరగడం సంతోషంగా ఉంది : డీఈవో ఎం.ప్రసాద్ బాబు**

రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యను బలోపేతం చేస్తూ విద్యా ప్రమాణాలు పెంచడానికి అనేక మార్పులను తీసుకురావడం జరిగింది. అందులో భాగంగా రూ.కోటా ్లది రుపాయిలతో ప్రభుత్వ పాఠశాలల్లో టీచర్లు, విద్యార్థులకు కావాల్సిన వసతులు కల్పించడం, సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్స్, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం సరఫరా, తల్లికి వందనం పథకాన్ని ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే అందరికి వర్తింపు చేయడం జరిగింది. దీంతో అనంతపురం జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో మంగళవారం నాటికి ప్రైవేట్ పాఠశాలల్లో 1,71,277 అడ్మిషన్లు, ప్రభుత్వ పాఠశాలల్లో 1,91,563 అడ్మిషన్లు జరిగాయి. ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 20,286 అడ్మిషన్లు పెరగడం చాలా సంతోషంగా ఉంది.

# అంతర్ రాష్ట్ర దొంగ అరెస్ట్

**- 13 తులాల బంగారు నగలు స్వాధీనం : డీఎస్పీ నరసింగప్ప**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి నరసింగప్ప



స్వాధీన పరుచుకున్న బంగారు నగలు

**పెనుకొండ జూలై 29 ప్రభాతవార్త**

ఆంధ్ర కర్ణాటక రాష్ట్రాలలో పలు చోరీ కేసులలో నిందితుడైన అంతరాష్ట్ర దొంగను అరెస్టు చేసి అతని వద్ద నుండి 13 తులాల బంగారు నగలు స్వాధీన పరచుకున్నట్లు డిఎస్పి నరసింగప్ప తెలిపారు. సోమవారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రొద్దం మండలంలో శేషాపురం గ్రామానికి చెందిన బోయ రాజు అలియాస్ నాగేంద్ర ఇటీవల పరిగి మండలంలో పలు గ్రామాలలో పలు ఇళ్లల్లో చోరీలకు పాల్పడడం జరిగిందన్నారు అంతకుముందు కర్ణాటకలో ఇతనిపై 12 చోరీ కేసులు నమోదై ఉన్నాయన్నారు. సోమవారం నాడు పరిగి మండలం గొర్రెపల్లి గ్రామ సమీపంలో ముద్దాయిని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు . ముద్దాయి ని అదుపులో తీసుకొని విచారించగా ఇతనితో పాటు పరిగి మండలం ఊటకూరు గ్రామానికి చెందిన చిన్నపరెడ్డి ఆలియా స్ శ్రీనివాసరెడ్డి కలిసి చోరీలకు పాల్పడినట్లు తెలిపారు శ్రీనివాసరెడ్డి ప్రస్తుతం కడప జైల్లో ఖైదీగా ఉన్నార న్నారు. అతని పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించవలసి ఉందన్నారు అతని వద్ద నుండి మరికొన్ని ఆభరణాలు స్వాధీన పరచుకోవాల్సి ఉందన్నారు కోర్టులో హాజరపరిచి రిమాండ్. కు తరలించడం జరిగిందన్నారు. ఈ కేసులో అత్యంత చాకచక్యంగా త్వరలో కేసును చేదించి ముద్దాయి అరెస్టు చేసి నగల స్వాధీన పరుచుకున్న సి ఐ రాఘవన్ పరిగి ఎస్ఐ రంగడు ఏఎస్ఐ వెంకటేశులు హెడ్ కానిస్టేబుల్ సునీల్ నాయక్ కానిస్టేబుల్స్ శివ సురేష్ రామంజి ధను నాగార్జున లను జిల్లా ఎస్పీ రత్న అభినందించారన్నారు.

**ప్రజా రంజకంగా చంద్రన్న పాలన**

**ప్రజలు అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ పనులు ..**

4 >>

02ATP29_02ATP29.qxd 29-07-2025 PM 11:08 Page 1



## మహిళను వేధించిన వారిపై చర్యలు తీసుకోండి




నిరసన తెలుపుతున్న దీపిక తదితరులు

హిందూపురం టౌన్ జులై 29 ప్రభాతవార్త

హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికురాలిని వేధించిన తెలుగుదేశం పార్టీకి చెందిన యుగంధర్, అమర్ అనే వ్యక్తులపై పోలీసుల చర్యలు తీసుకోవాలని మంగళవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త దీపిక పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హిందూపురంలో టిడిపి నాయకులు మహిళలపై చేస్తున్న వేధింపులు దాడులు వెంటనే ఆపాలని అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో మహిళలకు రక్షణ కరువైందని ఈ సందర్భంగా ఆరోపించారు. హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మహిళను వేధించడమే కాకుండా ఆమెను మానసికంగా హింసించి, తమపై పెట్టిన కేసును వెనక్కు తీసుకోకపోతే చంపేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ ఇలాంటి అరాచకాలను అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతిరెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ శివ, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యోగి నిస్వార్థ సేవ చేస్తే ప్రజల మన్ననలు



మాట్లాడుతున్న దృశ్యం

అమరాపురం జూలై 29 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం నందు మంగళవారం బదిలీపై వెళ్తున్న సర్వేయర్ల సన్మాన కార్యక్రమం తహసిల్దార్ లక్ష్మీనరసింహం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తాను విధులు నిర్వహిస్తున్న కార్యాలయంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవ చేస్తే ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకోవడం ఖాయం అన్నారు. అలా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సర్వేయర్లు మరియు వీఆర్వోలకు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ యూనస్ ఖాన్, ఆర్ఐ విన్సెంట్ పాల్, మండల సర్వేయర్ పుట్టరాజు తదితరులు ప్రసంగించారు. బదిలీపై మోరుబాగల్1కి మంజునాథ్, మూరుబాగల్2కి హనుమంతరాయ, జమ్ముల బండకి సర్వేశ్, మండలపల్లికి రమేష్, ముత్తుకూరు కి చేతన్, సోమందపల్లికి శృతి తదితరులకు ఘనంగా శాలువా పూలమాలలతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న వీఆర్వోలను సన్మానం చేశారు. అమరాపురం మండలంలో విధులు నిర్వహిస్తున్న సర్వేయర్లు నాగర్జున, గురుమూర్తి, నవనీత్, పవన్ కుమార్ ,జ్యోతి తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దోర్నాపల్లిలో సుపరిపాలనలో తొలి అడుగు



ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న నాయకులు

చిలమత్తూరు, జూలై 29 ప్రభాతవార్త

ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు మంగళవారం చిలమత్తూరు మండలం మురసలపల్లి పంచాయతీ దోర్నాలపల్లి గ్రామంలో మండల కన్వీనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అర్హులైన వారందరికి పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో సమస్యలు ఏవైనా వున్నాయా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరామిరెడ్డి, వేమనారాయణ, బయపరెడ్డి, కిష్టప్ప, విజయలక్ష్మి, విశ్వనాథ్‌రెడ్డి, సురేంద్ర, మంజునాథ్, ప్రసాద్, శ్రీనివాస్, బాలాజీ, చంద్ర, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి



సిపిఐ మహాసభల పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూలై 29 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఈనెల 31 నుండి ఆగస్టు 1 వరకు జరుగు సిపిఐ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు కోరారు. ఈ సందర్భంగా మహాసభలకు సంబంధించి పోస్టర్ల కరపత్రాలను మంగళవారం మండల కేంద్రంలోని మొరంపల్లి గ్రానైట్ పరిశ్రమల ఆవరణంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వినోద్‌కుమార్, దాదా పీర్, బాలస్వామి, మండల కార్యదర్శి బాలచంద్ర, జిల్లా వ్యవసాయ సహాయ కార్యదర్శి గోవింద్‌రెడ్డి ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సిపిఐ వుందన్నారు, శ్రీసత్యసాయి జిల్లాలో చిలమత్తూరు మండలం పలు సమస్యలతో వెనుకబడిందని ప్రజలు బ్రతుకుతెరువు కోసం కర్ణాటక రాష్ట్రానికి తరలి వెళుతున్నారన్నారు. మండల ప్రజలకు ఉపాధి లేక కరువు కోరల్లో నలిగిపోతున్నారన్నారు. దీంతో రైతులు, ప్రజలు నిత్యం వలసలు వెళ్లడం జరుగుతోందన్నారు. మండలం అభివృద్ధి కోసం భారత కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాటం చేయాల్సి న అవసరం ఎంతైనా వుందన్నారు. ఈ నెల 31 నుండి ఆగస్టు 1 వరకు ధర్మవరం పట్టణంలో జరుగు జిల్లా మహాసభలను కార్మిక, కర్షక, వ్యాపారులు, సిపిఐ శ్రేణులు మండలం నుండి పెద్దఎత్తున బయలుదేరి వెళ్లడం జరుగుతుందన్నారు. మండలంలోని ప్రతి ఒక్కరూ జిల్లా మహాసభకు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

హక్కుల గురించి తెలుసుకుందాం...

## హక్కులు సాధించుకుందాం

గోరంట్ల, జూలై 29 ప్రభాతవార్త

గోరంట్ల మండలంలోని వడిగేపల్లి పంచాయతీ కేంద్రంలోని ఎస్సి కాలనీలో బుధవారం పౌర హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్సి, ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యులు దేవరకొండ ఉమాశంకర్ తెలిపారు. మండల తహశీల్దార్ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారుల ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామని ఈ కార్యక్రమానికి దళితులతో పాటు ప్రజల సైతం హాజరై సమాజంలో ప్రజలు పొందవలసిన హక్కుల గురించి తెలుసుకోవాల్సి న అవసరం ఎంతైనా వుందని ఆయన తెలిపారు.

## వైకాపా అధినేత జగన్ ను కలిసిన హలుకూరు కాంతరాజు

### నియోజకవర్గ వైకాపా తాజా పరిస్థితిలపై చర్చ



జగన్ తో భేటీ అయిన హలుకూరు కాంతరాజు దృశ్యం

అమరాపురం జూలై 29 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదినేత మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లినివాసంలో అమరాపురం మండలం హలుకూరు గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, రాష్ట్ర వైకాపా ఆర్గనైజేషన్ అక్రివిటీ కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డిల సమక్షంలో నియోజకవర్గంలో కీలక నేతగా ఉన్న హలుకూరుకాంతరాజు వైకాపా అధినేత జగన్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తాజా మడకశిర రాజకీయాల గురించి, ముఖ్యంగా వైకాపా పార్టీ ప్రస్తుత పరిస్థితులను వివరంగా జగన్ అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. రానున్న రోజుల్లో పార్టీ కోసం గట్టిగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేసి పార్టీ బలోపేతం చేయాలని పార్టీలో మరియు పార్టీ అధికారంలోకి వచ్చిన తక్షణం సముచిత స్థానం కల్పిస్తానని జగన్ హామీ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న వైకాపా పార్టీ సమన్వయకర్త విషయం కూడా చర్చకు వచ్చినట్లు, పార్టీ పరిస్థితి , కార్యకర్తలు పడుతున్న కష్టాలను వివరంగా అధినేత దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని రాష్ట్ర బీసీ విభాగపు ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు తెలిపారు. ప్రతి విషయానికి సానుకూలంగా స్పందించి, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉండి ఏ కష్టం వచ్చినా ఆదుకోవాలని అని జగన్ సూచించడం జరిగిందన్నారు. త్వరలో మడకశిర నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి పార్టీ స్థితిగతులను చర్చించడానికి జగన్ హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

## భూమి సామర్థ్యాన్ని బట్టి ప్రతి రైతు మందులు వాడాలి

### -వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి మురళీకృష్ణ

అనంతపురం రూరల్, జులై 29 ప్రభాతవార్త



అరటి పంటను పరిశీలించి, రైతులతో సమావేశం నిర్వహిస్తున్న ఏఈఓ మురళీకృష్ణ

మండలంలోని ప్రతి రైతు వారికి కలిగి ఉన్న భూమి సామర్థ్యాన్ని బట్టి ఎరువు మందులు వాడాలని వ్యవసాయ శాఖ విస్తరణ అధికారి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం అనంత రూరల్ మండలం కందుకూరు, జంగాలపల్లి గ్రామాల్లోని రైతు సేవా కేంద్ర పరిధిలో పొలంలో మండలం వ్యవసాయ అధికారి ఏ. వెంకటకుమార్ ఆదేశాల మేరకు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మురళీకృష్ణ మాట్లాడుతూ సాయిల్ టెస్టు ఆధారంగా ఫర్టిలైజర్స్ వేసుకువాలి ప్రతి ఒక్కరు 3 సంవత్సరాలకు ఒక్కసారి సాయిల్టెస్టింగ్చేయించుకోవాలి అలాగే 31 వ తేది లోపు ప్రధాన మంత్రి ఫసల్ భీమా కోసం పంటలు సాగు చేసిన ప్రతి రైతు మీ పంట ఆధారంగా ప్రీమియం చెల్లించాలి అని తెలియజేశారు అలాగే ఖరీఫ్ 2025 లో వేరుశనగ వేసిన రైతులు 4045 రోజులకు లోపు జిప్సం వేసుకున్నట్లయితే కాయల సైజు, నాణ్యత, పెరిగి నూనె శాతం కూడా పెరిగి, దిగుబడి పెరుగును అని తెలియజేశారు అలాగే పచ్చ పురుగు నివారణకు మొదటి దశలు వేప నూనెను మరియు సర్ఫ్ కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఉద్యాన విస్తరణ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ రైతులకు నూరు శాతం సబ్సి డి ఇవ్వబడును అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆముదం పంటలో దాసరి పురుగు లేదా నామాలపురుగు నివారణ కు విత్తనశుద్ధి సాయంట్రా నిలిప్రోల్, థాయోమిథాక్సమ్ తో విత్తనశుద్ధి చేసుకున్నట్లు అయితే తొలి దశలో పురుగు ఆశించకుండాఉంటుందన్నారు అలాగే క్లోరాంట్రోనిలిప్రోల్ 0.4 ఎం ఎల్ ఇమామేక్టిన్ బెంజాయేట్1గ్రామ్ఇండోక్సి కార్బ్ 0.5 ఎం ఎల్ 1లీటర్ నీటికి కలిపి మొక్క బాగాతడిచేటట్లు పిచికారి చేయాలి. ఆముదంలో బూజు తెగులు నివారణకు ఫ్లూబెండిమేడ్ ఫేమ్ పిచికారి చేసుకోవాలి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారిమురళీకృష్ణ, గ్రామ రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు మల్లికార్జున ఎంపీఇఓలు నవనీత జడ్. బి యస్.ఎఫ్‌వారు, టీడీపీ నాయకులు ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు

## ప్రభుత్వం మా ఫీజులు కట్టింది... మాతో కట్టించుకున్న ఫీజులు వెనక్కి ఇవ్వండి

### -గోరంట్లలో పోలీసులను ఆశ్రయించిన శ్రీవెంకటేశ్వర ఐటిఐ విద్యార్థులు
### -కాలేజీ ఖాతాలో ఫీజులు పడ్డాయి తిరిగి ఇచ్చేస్తాం...ప్రిన్సిపాల్



కాలేజీ ఖాతాలో ఫీజులు జమ అయ్యాయని ఆధారాలు చూపిస్తున్న విద్యార్థులు

గోరంట్ల, జూలై 29 ప్రభాతవార్త

పేద విద్యార్థుల సౌకర్యార్థం వారి విద్యాభ్యాసం కోసం ప్రభుత్వం సాయం అందిస్తున్నా క్షేత్రస్థాయిలో వారు చదివే కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారని గోరంట్ల మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ఐటిఐ కాలేజీ విద్యార్థులు గగ్గోలు పెడుతున్నారు. గోరంట్ల మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర ఐటిఐ కాలేజీలో చదువుతున్న దాదాపు 80 మంది విద్యార్థులకు ప్రభుత్వం తల్లికి వందనం కింద కాలేజీ ఖాతాల్లో కొన్ని నెలల క్రితమే ఫీజు జమ చేసినప్పటికీ కాలేజీ యాజమాన్యం ఆ విషయాన్ని బహిర్గతం చేయకుండా విద్యార్థులతో ముక్కు పిండి ఫీజులు వసూలు చేస్తున్నారని ఆందోళనకు దిగారు. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం సాయం అందిస్తున్నప్పటికీ కాలేజీ యాజమాన్యం వల్ల అన్యాయానికి గురవుతున్నామని విద్యార్థులు మంగళవారం కళాశాల ప్రాంగణంలో ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై బాధిత విద్యార్థులు ధీరజ్, సాయికృష్ణ, చరణ్, జహీర్, సిద్ధార్థ, రోహిత్‌కుమార్, బిలాల్, నంద, ఆఫ్జల్, పవన్, నాగార్జున, యశ్వంత్, అభిషేక్, హరీష్, లక్ష్మీపతి, నరేష్, సుదర్శన్, అమర్నాథ్, ఉపేంద్ర తదితరులు మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని మాకు న్యాయం చేయాలంటూ సిఐ బోయ శేఖర్‌కు విన్నవించుకున్నారు. దీంతో స్పందించిన పోలీసులు కళాశాల ప్రిన్సి పాల్ శివప్పను పిలిపించి విచారణ ప్రారంభించారు.



**కాలేజీ ఖాతాల్లో ఫీజులు పడ్డాయి తిరిగి ఇచ్చేస్తాం: ప్రిన్సిపాల్**

ఈ సంఘటనపై ప్రిన్సి పాల్ శివప్ప స్పందిస్తూ కొంతమంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ పడిన మాట వాస్తవమేనని యాజమాన్యంతో మాట్లాడి ఫీజులు కట్టిన వారికి డబ్బు వాపస్ ఇస్తామని తెలిపారు.

## కేతిరెడ్డిపాలన అంటే పేకాట, కాల్ మనీ, మద్యం, ఫ్యాక్షన్, అభివృద్ధి మాయమాటలు...!

### - సత్యకుమార్ నాయకత్వంలో స్వార్ధరాజకీయాలకు తావులేదు...!



విలేఖరులతో మాట్లాడుతున్న బీజేపీనాయకులు

ధర్మవరం,జూలై29(ప్రభాతవార్త)

పట్టణంలో ప్రజలను ఆర్థికంగా దోచుకుం టున్న కాల్మనీ మాఫియాల దుర్మార్గాలను చర్యలు రోజురోజుకూ పెరిగి పోతున్నాయని దీని వల్ల పేద ప్రజలు అప్పుల ఊబిలోకి కూరుకుపోతున్నాయని బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వడ్డీ వ్యా పారస్థులతోకలిసి పలు అం శాలను ఆయన ముందుంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మ వరంలో కాల్ మనీ బాధితులకు రక్షణగా ఎన్డీఏ కార్యాలయం ముందుకు వచ్చింద న్నారు. ఇకపై ఎవరిపైనైనా అక్రమ వడ్డీవసూళ్ల పేరుతో వేధిం పులు జరిగినా పీడీయాక్ట్ నమోదు చేయిస్తామన్నారు. ఈ కాల్ మనీ వ్యవస్థకు ప్రధాన ప్రోత్సా హకుడు మాజీ ఎమ్మెల్యేకేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఆయన హయాంలో అక్రమాల కేంద్రం గా మారిందన్నారు ల్యాండ్, శాండ్,మెన్స్ లాంటి అక్రమ రవాణనా, పేకాట శిబి రాలు, మద్యంసరఫరా, గంజాయి ఫ్యాక్షన్ మద్దతువంటి అనేక అక్రమ కార్యకలా పాలకు కేతిరెడ్డి, అతడి అనుచరులు పాల్పడ్డారన్నారు. ప్రత్యేకంగా ఎర్రగుంట రాజా ఒక వడ్డీ వ్యాపరస్థుడు కేతిరెడ్డి వర్గానికి చెందినవ్యక్తి అన్నారు. అతని దౌర్జ న్యాలకు గురైన బాధితులు తమ బాధను బీజేపీ ముందు వెల్లడించా రన్నారు. బాధితులపై శారీరకంగా దాడిచేయడం, ఆస్తులు లాక్కోవడం లాంటి దుర్మార్గమైన చర్యలు ఇటీవల కొంతకాలంగావెలుగు చూస్తున్నాయన్నారు. ఇకపై వడ్డీ వ్యాపారస్థులు పేద ప్రజల జోలికి వెళ్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి సాకే ఓబులేశు, పట్టణ అధ్యక్షుడు జింకా చంద్ర, మండల అధ్యక్షుడు గొట్లూరుచంద్ర, మైనార్టీనాయకులు నబీ రసూల్, శం కర, చంద్రమౌళి, గంగాదర్, చిన్నలింగమయ్య, జూటూరు వెంక టేశ్, ప్రకాశ్ గౌడ్, బండ్లపల్లిరాజు, సోమ్లానాయక్, మహిళా నాయకురాళ్ల పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



రైతులకు సూచనలు చేస్తున్న వ్యవసాయ అధికారులు

బత్తలపల్లి, జూలై 29 ప్రభాతవార్త

బత్తలపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలోని జి.రమేష్ బాబు పొలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన పొలం పిలుస్తోందిలో ధర్మవరం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మానాయక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వివిధ పంటలలో పాటించాల్సి న సమగ్ర యాజమాన్యం గురించి, రైతుల అవలంబించాల్సి న సాగు పద్ధతుల గురించి వివరించారు. అనంతరం మండల కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువులు పురుగు మందులకు సంబంధించిన అన్ని రికార్డులు మెయింటైన్ చేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఎరువులు, పురుగు మందులు అమ్మవలసిందిగా సూచనలు చేశారు. అలాగే రైతులు పురుగు మందులు, ఎరువులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రశీదు తీసుకోవాలని తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉపేంద్ర రెడ్డి, శ్రీనివాసులు ఆర్ఎస్కే సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

## విమర్శలు పట్టించుకుంటే సమస్యలు పరిష్కరించలేం...!



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న పరిటాలశ్రీరామ్

ధర్మవరం, జూలై 29(ప్రభాతవార్త)

ఎవరో విమర్శలు చేస్తున్నారని పట్టించుకుంటే మనం ఏ సమస్యలు పరిష్క రించలేమని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అన్నారు. పట్టణంలో మంగళవారం 1, 2, 3, 4 వార్డులలో మీ సమస్యమా బాధ్యత కార్యక్రమాన్ని పరిటాలశ్రీరామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ప్రజల నుంచి పింఛన్లు, ఇళ్ల స్థలాలు, చేనేత కార్మికులు పింఛన్లు కావాలం టూ వచ్చిన అర్జీలను పరిటాల శ్రీరామ్ స్వీకరించారు. విద్యుత్సమస్యలు, ఇళ్లపట్టాలకు సంబంధించిన సమ స్యలపై కూడా పిర్యాదులు వచ్చాయి. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఏడాది పాలన తరువాత ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవాల్సి న బాధ్యత మాపై ఉందన్నారు. అందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమంపై కూడా విమర్శలు చేయడం సరికాదన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యల్లో కొన్ని అయిన పరిష్కరిం చాలన్నదే మా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతంకాటమయ్య, నియోజకవర్గ క్లస్టర్ ఇన్చార్జ్ చిం తలపల్లిమహేశ్ చౌదరి, పట్టణ అధ్యక్షుడు పరిశేసుధాకర్, నాయకులు పణికుమార్, పురుషోత్తగౌడ్, సంధారాఘవ, భీమనేని ప్రసాద్నాయుడు, లోకేశ్, అంబటిసనత్, రాళ్లపల్లిషరీప్, అత్తర్రహీం, అస్లాం, కేశగాళ్లశీన, రాజ్కుమార్నాయుడు, మాబు,పోలం కిహరి, బొట్టుకిష్ట, జింకలరాజన్న, కొత్తపేట ఆది, పల్లపు శంకర్ పాల్గొన్నారు.

## నూతన సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక సమావేశం



సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంపీడీవో

అగళి జూలై 29 ప్రభాతవార్త

ఇటీవల బదిలీలపై కొత్తగా వచ్చిన సచివాలయ సిబ్బందితో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తాసిల్దార్ సుబ్బారావు ఈ ఓ ఆర్ డి పద్మ ప్రత్యేక సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ శ4 చిల్డ్రన్ విథౌట్ ఆధార్ అప్డేట్ ఈ కేవైసీ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ సిటిజన్ ఫీడ్ బ్యాక్ మరియు వివిధ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో తెలిపారు సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్ ఫణి కుమార్ రాజు నాయక్ రాజశేఖర్ జీవరత్నం వివిధ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు

## పి.వి.ఎన్ మాధవ్ జిల్లా పర్యటనను విజయవంతం చేద్దాం

### - ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా విధుల్లో నిలవాలి: హరీష్ బాబు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న హరీష్ బాబు

బత్తలపల్లి, జూలై 29 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పి.వి.ఎన్. మాధవ్ ఈ నెల 31వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాకు తొలిసారి పర్యటించనున్న సందర్భంగా, ఈ పర్యటనను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో బీజేపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఈక్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, మంగళవారం, బత్తలపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు భాస్కర్ నేతృత్వంలో ఒక విశేష ప్రణాళికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పి.వి.ఎన్. మాధవ్ జిల్లాపర్యటనను పురస్కరించుకుని నిర్వహించాల్సిన స్వాగత కార్యక్రమాలు, ర్యాలీలు, కార్యకర్తల సమీకరణ, భద్రతా ఏర్పాట్లు, వాహన సదుపాయాలు, స్థానిక నాయకత్వంతో సమన్వయ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పాల్గొని ఆయన మాట్లాడుతూ, పి.వి.ఎన్. మాధవ్ రాష్ట్రానికి నాయకత్వం వహించన తరువాత తొలి పర్యటన ఇదన్నారు. ఈ సందర్భంగా మన జిల్లా నుండి పార్టీ శక్తిని, నియమిత శైలిని, క్రమశిక్షణను ఆయన ప్రత్యక్షంగా చూడ గలుగుతారన్నారు. ప్రతి కార్యకర్త తగిన బాధ్యతతో వ్యవహరించి, కార్యక్రమాన్ని గౌరవప్రదంగా నిర్వహించేందుకు ముందుండాలి, అని అన్నారు. అలాగే, పార్టీ బలోపేతానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి, ప్రజలతో బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ పర్యటన మంచి అవకాశమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, మండల అధ్యక్షుడు భాస్కర్, ఆకులేటి వీరనారప్ప, మల్లికార్జున, తాతయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

## కాల్ మనీ గ్యాంగులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - ఇందులో ఏ పార్టీ వారున్న శిక్షించాల్సిందే...!
### - కాల్ మనీగ్యాంగ్ దాడికిగురైన చేనేత కార్మికుడి కుటుంబాన్ని పరిటాల శ్రీరామ్ పరామర్శ.



చేనేత కార్మికుడి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న పరిటాలశ్రీరామ్

ధర్మవరం, జూలై 29(ప్రభాతవార్త)

కాల్ మనీ గ్యాంగులపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ విజ్ఞప్తిచేశారు. ఇటీవల కాల్ మనీ గ్యాంగ్ దాడికి గురైన శాంతినగర్ కు చెందిన చేనేత కార్మికుడు రమణ కుటుంబాన్ని మంగళవారం పరిటాలశ్రీరామ్ పరామర్శించారు. చేనేత కార్మికుడు రమణ ఇంటికి పరిటాలశ్రీరామ్ వెళ్లి ఏం జరిగింది. అప్పుఎంత తీసుకున్నారు. ఎవరి వద్ద తీసుకున్నారు. వడ్డీ ఎంత తదితర వాటిపై ఆరాతీశారు. గతంలో కూడా ఇలానే దాడులు జరిగాయని రమణతోపాటు ఆయన భార్య భారతి పరిటాలశ్రీరామ్ ఎదుట తీవ్ర ఆవేదన వ్యక్తంచేసింది. పిల్లలున్నారు. మహిళలున్నారని చూడకుండా విచక్షణారహితంగా దాడిచేశారన్నారు. ఇలాంటి వేధింపులపై ముందేపిర్యాదు చేసి ఉంటే బాగుండేదని పరిటాలశ్రీరామ్ అన్నారు. ధర్మవరంలో కాల్మనీ గ్యాంగు లబాధితులు ఎవరైనా ఉంటే ధైర్యంగా ముందుకు రావాలని పరిటాలశ్రీరామ్ పిలుపు నిచ్చారు. ఇలాంటి వారు ఏ పార్టీలో ఉన్న ఉపేక్షించే ప్రసక్తేలేదన్నారు. ప్రజలు కూడా ప్రైవేటు అప్పుల జోలికి వెళ్లరాదని వారి వేదింపులు తట్టుకోలేక క్షణికావేశం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. పరిటాలశ్రీరామ్ వెంట టీడీపీ పట్టణ అధ్యక్షుడు పరిశేసుదాకర్: చేనేతప్రముఖులు, టీడీపీ నాయకులు సంధారాఘువ, లోకేశ్ ఉన్నారు.

## బ్యాంకుల వద్ద 24 గంటల నిఘా ఉండేలా చూడండి

### బ్యాంకు మేనేజర్లకు నోటీసులు అందించిన పోలీసులు

బత్తలపల్లి, జూలై 29 ప్రభాతవార్త



ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కు నోటీసులు అందజేస్తున్న ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి

ఇటీవల కాలం లో జరుగుతున్న బ్యాంకు దోపిడీలు, దొంగతనాలు జరుగుతుండడాన్ని దృష్టిలో ఉంచుకొని బ్యాంకుల వద్ద 24 గంటల నిఘా ఉండేలా సీసీ కెమెరాలు ఆన్ చేసి ఉంచాలని బత్తలపల్లి పోలీసులు బ్యాంక్ మేనేజర్లకు నోటీసులు అందజేశారు. మంగళవారం రూరల్ సీఐ ప్రభాకర్, ఎస్సై సోమశేఖర్ల ఆదేశాల మేరకు మండలం కేంద్రం లో ఉన్న స్టేట్ బ్యాంకు, గ్రామీణ బ్యాంకు, యూనియన్ బ్యాంకు, బరోడా బ్యాంకు మేనేజర్ లకు ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తి నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బ్యాంకు భద్రత కొరకు 24/7 సి సి కెమెరా నిఘా ఉండేలా, సేఫ్టీ అలారం, సెక్యూరిటీ గార్డ్ వంటివి ఏర్పాటు చేసుకోవాలని నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

## మునిసిపాలిటీలో పనివిధానాన్ని 12 గంటలకు పెంచరాదంటూ కమీషనర్ కు వినతి



కమిషనర్ కు వినతిపత్రాన్ని అందజేస్తున్న సీఐటీయూనాయకులు,

ధర్మవరం, జూలై 29(ప్రభాతవార్త)

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ధర్మవరం మున్సి పాలిటీలో ఇంజనీరింగ్ సెక్షన్లో ఔట్సోర్సింగ్ కార్మికులతో 12 గంటలు పనిచేయిస్తున్నారని ఆ పనివిధానాన్ని తగ్గించాలని సిఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణలు డిమాండ్చేశారు. ఈ మేరకు మంగళవారం మ సిన్సిపల్ కమిషనర్ ప్రమోద కుమార్ను ఇంజనీరింగ్ కార్మికులతో కలిసి సీఐటీయూ నాయకులు కలిసి సమస్యను విన్నవించారు. కార్మికులు గత 10 ఏళ్ళుగ తమ విధులు నిర్వహిస్తున్నారని, కానీ అలాకాకుండా కార్మికులను విదులలో మార్పులు, చేర్పులు చేస్తూ రోజుకు 12గంటలు పనిచేయాలని చెప్పడం జరిగిందన్న విషయాన్ని సీఐటీయూ నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు నాగభూషణం, జిల్లా కార్యదర్శి లక్ష్మీ నారాయణ, నాయకులు అయూబ్ఖాన్, ఉమ్మడి అనంతపురంజిల్లా నాయకులు మల్లికార్జున, గణేశ్, రమణలు కమిషనర్ ను కలిసి కార్మికులు చేస్తున్న 8గంటల పని విధానాన్ని కాకుండా ధర్మవరం మున్సిపాలిటీలో 12గంటలు పని చేయిస్తున్నారని, ఈ విదానం వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారని వారు విన్నవించారు. స్పందించిన కమిషనర్ కార్మికులు 8గంటలు పనిచేసేవిధంగా మార్పుచేస్తామని సీఐటీయూనాయకులకు హామీ ఇచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో ఇంజనీరింగ్, పారిశుద్యకార్మిక సంఘం నాయకులు బొగ్గునాగరాజు, బాబు, సాకేబాబు, యోగేశ్, అనిల్, లక్ష్మీఓబులేశు ఉన్నారు.

03ATP29_03ATP29.qxd 29-07-2025 PM 11:55 Page 1



## బిజెపి రాష్ట్ర అధ్యక్షుల మాధవ్ జిల్లా పర్యటన విజయవంతం చేయండి

### పార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు రాజేష్ పిలుపు

అనంతపురం సిటీ, జులై 29 ప్రభాతవార్త



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు రాజేష్.

భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లా పర్యటనను విజయవంతం చేయాలని ఆపార్టీ శ్రేణులకు జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ పిలుపునిచ్చారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం పార్టీ సీనియర్ నేతలతో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా మాధవ్ మొదటి సారి జిల్లా పర్యటనకు తొలిసారిగా బుధవారం జిల్లాకు రాబోతున్నారన్నారు. నగరంలో జిల్లా విస్తృత స్థాయి కార్యకర్తల శోభా యాత్ర స్థానిక కృష్ణ కళామందిరం నుంచి లలితా కళా పరిషత్ వరకు శోభ యాత్రలో పాల్గొని, లలితా కళా పరిషత్ ఫంక్షన్ హాల్లో జరిగే కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అదే విధంగా పలు కార్యక్రమా లలో పాల్గొంటా రని ఆయా కార్యక్రమాలలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెపి సీనియర్ నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, కనంపల్లి చిరంజీవి రెడ్డి, కాపు రామచంద్రారెడ్డి ,వెంకటేశ్వర్ రెడ్డి, రత్నమయ్య , బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , జిల్లా కార్యదర్శి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కౌలురైతులకు గుర్తింపు కార్డులు మంజూరు జారీచేయాలి

### జిల్లా రైతు సంఘం అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్



విఆర్ఓ తాతయ్యకు వినతిపత్రం అంద చేస్తున్నజిల్లా రైతుసంఘం నేతలు

శింగనమల జులై 29 (ప్రభాతవార్త) రాష్ట్ర ప్రభుత్వం కౌలురైతులకు సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని జిల్లారైతుసంఘము అధ్యక్షులు డి చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం కౌలురైతు సంఘము రాష్టసమితి పిలుపు మేరకుమండల పరిధిలోని, కోరివిపల్లి, సలకంచెరువు, శింగనమల సచివాలయఅ ధికారులకు కౌలురైతుల సమస్యలపై వినతిపత్రము అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లారైతుసంఘముఅధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తవుతు న్నది. కౌలురైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ పెట్టడం లేదని. గుర్తింపు కార్డులు లేకపోవడం వలన పంట రుణాలు, పంటల భీమా పథకం వర్తింప చేయడంలేదని. ఈ పంట నమోదు కూడా జరిగే అవకాశం లేదు. భవిష్యత్తులో ఇచ్చే అన్నదాత సుఖీభవ పథకం అందుతుందని గ్యారెంటీ లేదు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో పంటలు అమ్ముకోవడానికి వెసులుబాటు ఉండదు. ప్రకృతి విపత్తులవల్ల పంటలు నష్టపోయినప్పుడు అందించే ఇన్పుట్ సబ్సిడీ,పంటల పరిహారం కూడా కౌలురైతుల అందుకుండా పోతున్నది కాబట్టి పై అంశాలను పరిశీలిం చినప్పుడు తక్షణమే కౌలు రైతులను ఆదుకోవడానికి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమములో రైతుసంఘము నియోజ కవర్గ అధ్యక్షులు మధు యాదవ్, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు చేనేత మధు ,చికెన్ భాష వ్యవసాయకార్మిక సంఘం మండల కార్యదర్శి ఓబులపతి, రైతు సం ఘం మండల కార్యదర్శి బయన్న, మరియు రామాంజ నేయులు ,పెద్దక్క, ఓబులేసు ,బాలిరెడ్డి ,చిన్న రంగడు, ముత్యాలు కౌలు రైతులు పాల్గొన్నారు.

## పి4 కార్యక్రమం నిర్బంధం చేస్తే బహిష్కరిస్తాం

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య

అనంతపురం న్యూటౌన్, జూలై 29 ప్రభాతవార్త

జిరో పావర్టీ (పి4) కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థి కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకోవాలంటూ విద్యాశాఖ అధికారులు నిర్బంధం చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య తెలిపారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....రాష్ట్రంలో పేదరిక నిర్మూలన పేరుతో ముఖ్యమంత్రి ప్రారంభించిన పి4 కార్యక్రమంలో సంపన్నులు ముందుకు వచ్చి పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని, అయితే ముఖ్యమంత్రి చేపట్టిన కార్యక్రమానికి పెద్దగా స్పందన రాకపోవడంతో ఇప్పుడు ఆ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులపై నెడుతున్నారన్నారు. పి4 విధానంలో భాగంగా ప్రతి ప్రధానోపాధ్యాయుడు కనీసం 5 కుటుంబాలను, ఉపాధ్యాయులు 2 కుటుంబాలను తప్పనిసరిగా దత్తత తీసుకుని ఆన్లైన్ రిజిష్టర్ చేయాలని విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులకు లింక్ లు పంపి రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని పదేపదే ఒత్తిడి చేయడం, పి4 రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని అత్యవసరంగా పూర్తి చేయాలంటూ ఉపాధ్యాయులకు తాకిదులు ఇవ్వడం ద్వారా ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం గడిచినా ఇప్పటివరకు ఒక్క డిఏ కూడా మంజూరు చేయలేదన్నారు. 12వ పిఆర్సి కమీషనర్ను నియమించలేదన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన 20వేల కోట్ల బకాయిలు చెల్లించేందుకు రూట్ మ్యాప్ ప్రకటించలేదన్నారు. కనీసం ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలపై సంఘాలతో చర్చించలేదన్నారు. ఇటీవల బదిలీలలో సర్దుబాటుకు గురై దాదాపు 2 నెలలుగా జీతాలు పొందలేకపోతున్న ఉపాధ్యాయుల సమస్యను పరిష్కరించిందిలేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు ముందుగా పేద కుటుంబాలను దత్తత తీసుకుని ఆదర్శంగా నిలవాలని, ఆ తర్వాత మాత్రమే క్రిందిస్థాయి ఉద్యోగులను అడగాలని, కాని ఇప్పటి వరకు ఏ ఒక్కరూ ఏ ఒక్క కుటుంబాన్ని దత్తత తీసుకున్న దాఖలాలు కనబడడం లేదని, కాని ఉద్యోగులు, ఉపాధ్యాయులను పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలని ప్రభుత్వం నిర్బంధించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు రమణయ్య మాట్లాడుతూ.... ప్రభుత్వం పిలుపు ఇచ్చినా, ఇవ్వకపోయినా ఉపాధ్యాయుల్లో అనేకమంది పేద విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడుతున్నారని, ఉపాధ్యాయ సంఘాలు కూడా వరదలు, అగ్ని ప్రమాదాలు, కోవిడ్ వంటి వివిధ సందర్భాలలో ప్రజలకు ప్రభుత్వంకంటే ఎక్కువ సహకారం అందించిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేసారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎవరైనా స్వచ్ఛందంగా పి4 కార్యక్రమంలో భాగస్వాములైతే హర్షిస్తామని, అంతే తప్ప విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులపై రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటూ ఒత్తిడి చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామని, అయినా ఉపాధ్యాయులపై నిర్బంధం చేస్తే పి4 కార్యక్రమాన్ని బహిష్కరించాలంటూ పిలుపు ఇవ్వడానికి వెనుకాడబోమని వారు హెచ్చరించారు. అలాగే నగరపాలక సంస్థలోని క్లస్టర్ ఉన్నత పాఠశాలలో పని చేస్తున్న ఎస్ జి టి ఉర్దూ ఉపాధ్యాయులను అబ్దుల్ కలాం ఉర్దూ ఉన్నత పాఠశాలకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు, ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్, సీనియర్ నాయకులు కోటేశ్వరప్ప, నాయకులు శ్రీనివాసులు, ముసలప్ప, పవన్ కుమార్, బికె నారాయణ, రమేష్ ,మహమ్మద్ గౌస్ ,సిద్ధన్న, షాహిదా, సాజిద, అయాజ్, అమీన్ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

ఆత్మకూరు, జూలై 29 ప్రభాతవార్త



వినతిపత్రం అందజేస్తున్న కౌలు రైతుల సంఘం నాయకులు

కౌలు రైతులకు కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కౌలు రైతు సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కౌలు రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపు మేరకు మండల కౌలు రైతు సంఘం నాయకులు కౌలు రైతుల సమస్యలపై గ్రామ సచివాల యల్లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రెండు నెలలు పూర్తివుతున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయడంలో నిర్లక్ష్యం చేస్తూన్నరని ఆవేదన వ్యక్తంచేశారు. రైలుకు కౌలు గుర్తింపు కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వం అందించే పంట రుణాలు, పంటల భీమా,పంటల నమోదు,అన్నదాత సుఖీభవ వంటి ప్రభుత్వ పథకాలు కౌలు రైతులకు వర్తింపువని పేర్కొన్నారు .రైతులను ఆదుకోవాలంటే తక్షణమే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలన్నారు. దురదృష్టవాస్తు ఆత్మహత్యలకు పాల్పడిన కౌలు రైతుల కుటుంబాలకు రూ,10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం నాయకులు కృష్ణమూర్తి, ముత్యాలప్ప, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నేటి దళిత గిరిజన హక్కుల సాధన సమితి ధర్నాకు మద్దతు

### ఈ టి ఫ్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వెంకటరామయ్య

అనంతపురం జులై 29 ప్రభాతవార్త



వెంకటరామయ్య

దళిత గిరిజన హక్కుల సాధన సమితి ఎస్సీ ఎస్టీ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాకు ఈటీఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు వై వెంకటరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టాన్ని పటిష్టంగా అమలుపరచాలన్న డిమా ండ్ తో బుధవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత గిరిజన హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాకు ఆయన మద్దతు ప్రకటించారు. దళిత గిరిజనులపై దాడులు, అత్యాచార సంఘటనలు అధికమయ్యాయన్నారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తీవ్రంగా పరిగణించి న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సమస్యపై నిర్వహించే ధర్నాకు ఏకలవ్య ట్రైబల్ ఫెడరే షన్(ఈ టి ఫ్ ) ఉమ్మడి జిల్లాల తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆయన వెల్లడించారు

## సచివాలయ ఉద్యోగులకు సన్మానం

యాడికి, జూలై 29 ప్రభాతవార్త



సచివాలయం ఉద్యోగులను సన్మానించిన దృశ్యం

మండలంలోని రాయలచెరువు గ్రామ సచివాలయంలో మంగళవారం సర్పంచు తలారి అరుణ నాగేష్, కార్యదర్శి అరుణ్‌బాబు ఆధ్వర్యంలో బదిలీపై వెళుతున్న సచివాలయ ఉద్యోగులను మంగళవారం శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు గ్రామస్తులతో, సిబ్బందితో వున్న అనుబంధాన్ని గుర్తుకు చేసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సహజమని సమాజానికి తమ వంతు సహాయ సహకారాలు అందించి, ప్రజలతో మమేకమైకమైతే వారిని ప్రజలు ఎప్పటికీ మరువరన్నారు. సచివాలయాలకు వివిధ పనులపై ఎక్కువగా నిరక్షరాస్యులు వస్తూ వుంటారని ఓర్పు సహనంతో వారికి చేసే సహాయ సహకారాలు వారు ఎప్పటికీ గుర్తుంచుకుంటారన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే దిశా నిర్దేశకులు ఉద్యోగస్తులేనని నాయకుడు తలారి నాగేష్, కార్యదర్శి అరుణ్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగి శ్రీకాంత్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల అనుబంధాన్ని గుర్తుకు చేసుకొని కన్నీళ్ల పర్యంతమయ్యాడు. కుటుంబసభ్యుల వలే కలిసిమెలిసి ఇలా విడిపోతున్నందుకు చాలా బాధగా వుందన్నారు. అతడు మాట్లాడుతున్నంత సేపు ప్రతి ఒక్కరు కన్నీళ్లు పెట్టుకోవడం విశేషం. తాను కుటుంబసభ్యుల వలే కలిసిమెలిసి ఇంతకాలం ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించామని గ్రామ పెద్దలు, సిబ్బంది, ప్రజలు సహాయ సహకారాలతోనే ఇలా విజయవంతంగా ఐదు సంవత్సరాలు పూర్తి చేశామని ఈ సందర్భంగా ఐదు సంవత్సరాల జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. అనంతరం కుమార్, భార్గవ్, నారాయణస్వామి, పద్మావతి, రజని, కోమలి తమ మనోగతాన్ని వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జగదీశ్వర్‌నాయుడు, రషీద్, ఉపేంద్రగౌడ్, జిలాన్‌బాష, మహేంద్ర. హనుమంతరెడ్డి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## కేసుల్లో పట్టుబడిన వాహనాలు వేలం

ఆత్మకూరు జూలై 29 ప్రభాతవార్త



ఎస్ఐ లక్ష్మణరావు

ఆత్మకూరు పోలీసు స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలను ఆగష్టు 1వ తేదిన ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్ఐ లక్ష్మణరావు మంగళవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేరములతో పట్టుబడిన 2 ఆటోలు, ద్విచక్ర వాహనాలు 5, మొత్తం 7 వాహనాలను 1 వ,తే దిన స్థానిక పోలీసు స్టేషన్‌లో వేలం నిర్వహిస్తామన్నారు. బహిరంగ వేలంలో పాల్గొన్న వారు ద్విచక్ర వాహనాలకు రూ,2వేలు, ఆటోలకు 3 వేలు రూపాయలు ఎంట్రీ రుసుమును చెల్లించి వేలంలో పాల్గొన్నాలని తెలిపారు.

## అక్రమంగా నిల్వ వుంచిన సిలిండర్లు స్వాధీనం

అనంతపురం కలెక్టరేట్ జులై 29 ప్రభాతవార్త



స్వాధీనం చేసుకున్న సిలిండర్లతో విజిలెన్స్ అధికారులు

గృహ వినియోగానికి నిర్దేశించిన 38 సిలిండర్లను అక్రమంగా నిల్వ ఉంచిన వ్యాపారులపై విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించి వాటిని స్వాధీనం చేసుకున్నారు కళ్యాణదుర్గం పట్టణంలోని వేరువేరు ప్రాంతాలలో ఉన్న ఇళ్లలో సిలిండర్లను స్వాధీనం చేసుకున్నట్లు అనంతపురం ప్రాంతీయ నిఘా అమలు అధికారి ప్రసాద్ తెలిపారు వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్లను మాత్రమే వ్యాపార కేంద్రాలలో వాడాలని గృహ అవసరాలకు వాడే సిలిండర్లను వాడకూడదని ఈ సందర్భ ంగా వ్యాపారులను హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సద్గురు డు, వెంకట ప్రసాద్ డి సి టి ఓ సురేష్ కుమార్ సిఎస్ డిటి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## 20 సంవత్సరాల సమస్యను రెండు గంటల్లో పరిష్కరించిన హెచ్‌ఆర్‌ఏజె సభ్యులు

తాడిపత్రిటౌన్, జూలై 29 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న హెచ్‌ఆర్‌ఏజె సభ్యులు

అనంతపురం జిల్లా సరిహద్దులోని నంద్యాల జిల్లా సంజామల మండలం అక్కంపల్లి గ్రామంలో చంద్రశేఖర్‌రెడ్డి అనే ఆర్మీ వ్యక్తి తన స్థలం కబ్జాకు గురైందని గత 20 సంవత్సరాల నుండి తహశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా కూడా ఫలితం లేదని హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ ఆంధ్రప్రదేశ్ మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతికి ఫిర్యాదు చేయడంతో హెచ్‌ఆర్‌ఏజే జాతీయ అధ్యక్షుడు నందం నరసింహారావు సూచనతో హెచ్‌ఆర్‌ఏజె సంస్థకు ఇండియన్ ఆర్మీ మీద గౌరవం ఉన్నందున వారు ఫిర్యాదు ఇచ్చిన మరుసటి రోజునే వారి ఊరికి వెళ్లి విచారణ జరిపి ఇరుపక్షాలతో మాట్లాడి చంద్రశేఖర్‌రెడ్డి కి న్యాయం చేయడం జరిగింది. 20 సంవత్సరాల సమస్య కేవలం రెండు గంటల్లోనే పరిష్కరించడం జరిగింది. గొరిగే లక్ష్మయ్య వాళ్ళ కుమారులు వెంకటరమణ, చౌడయ్య హెచ్‌ఆర్‌ఏజే ఇచ్చిన కౌన్సిలింగ్‌కి వాళ్ల అభిప్రాయాన్ని మార్చుకొని సహకరించడం జరిగింది. ఎటువంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా సమస్యను పరిష్కరించిన ఘనత హెచ్‌ఆర్‌ఏజేకు దక్కుతుందని మహిళా అధ్యక్షురాలు కాకర్ల సరస్వతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుపాటి కరుణాకర్, టౌన్ ప్రెసిడెంట్ మహబూబ్‌బాషా, శంషాద్ పాల్గొన్నారు.

## పామిడికి చేరిన సత్యసాయి ప్రేమప్రవహిని రథం



పామిడికి చేరిన సత్యసాయి ప్రేమప్రవహిని రథం



కళశపూజలో శ్రీ సత్యసాయి సేవా సమితి మహిళలు

పామిడి జూలై 29 ప్రభాతవార్త

శ్రీ సత్యసాయి బాబా శత జయంతిని పురష్కరించుకుని దేశవ్యాప్త పర్యటనలో భాగంగా గుంతకల్లులో ప్రారంభమైనా సత్యసాయి ప్రేమప్రవహిని రథం మంగళవారం పామిడికి చేరింది. స్థానిక శ్రీ సత్యసాయి సేవా సమితి సభ్యులు ద్విచక్ర వాహనాల ర్యాలీతో నగరోత్సవం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు విశ్వనాథ్, రాజేశ్వరి ఇంటి అవరణంలో కళశపూజ, అర్చన, భజన, మంగళహారతి గావించారు. స్వామి వారి ఫోటోలు, విభూదిని రథం వద్ద భక్తి శ్రద్దలతో భక్తులకు పంపిణీ చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఈ రథయాత్ర కొనసాగుతుందని శ్రీ సత్యబాబా కీర్తనలను ఆలపిస్తూ బోదనలను ప్రసంగాలను ప్రతి ఒక్కరికి తెలియజేయట ం జరుగుతుందని రథం ఇంచార్జ్ రామచంద్రమూర్తి వెల్లడించారు.

## జి జి హెచ్ లో కరెంట్ ప్యానల్స్ రిపేరి

అనంతపురం వైద్యం, జూలై 29 ప్రభాతవార్త



ఎలక్ట్రికల్ ప్యానెల్ బోర్డులను సరిచేయిస్తున్న జిజిహెచ్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాం

ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో ప్రధాన ఎలక్ట్రిక్ ప్యానల్ బోర్డు కేబుల్స్ అస్తవ్యస్తంగా ఉండి నిత్యం షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదాలకు దారితీస్తుందని గుర్తించిన జిజిహెచ్ ఇంచార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారామ్ సదరు సమస్య పరిష్కారానికి సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసి కమిటీ సిఫారసుల మేరకు మంగళవారంప్యానెల్ బోర్డు లోని కేబుల్స్ ను విభజించి కొత్తగా 600 యామ్స్ సామర్థం గల రెండు బస్స్ బార్లను ఏర్పాటు చేశారు. ఈ బస్ బార్‌లకు ప్యానెల్ బోర్డు నుండి వచ్చే కేబుల్స్‌ను సక్రమంగా మార్గనిర్దేశం చేసి, బస్ బార్‌లలోకి కనెక్ట్ చేయడం జరిగింది. ఫలితంగా, విద్యుత్ సరఫరా సమర్థంగా సాగి ప్రమాదాలు నివారించబడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రంలో, ఎమర్జెన్సీ మెడిసిన్ హెచ్ ఓ డి డాక్టర్ శ్రీనివాసులు ,మెడిసిన్ హెచ్ ఓ డి భీమసేన ఆచారి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్ శౌరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌజన్య కుమార్ , ఆర్ఎంవోలు డాక్టర్ రామకృష్ణ, హేమలత, ఎలక్ట్రికల్ ఇన్ చార్జ్ హరి ప్రసాద్ , బయోమెడికల్ ఇంజనీర్ గురుబసవ, ఎలక్ట్రీషన్లు నాగేశ్వర్ రావు సుధాకర్, నరసింహ తదితురుల పాల్గొన్నారు.

## రమేష్‌రెడ్డి, ఫయాజ్‌బాషలకు ఆహ్వానపత్రికలు అందచేసిన విశ్వేశ్వర్‌రెడ్డి



రమేష్‌రెడ్డికి ఆహ్వానపత్రిక అందచేస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి



ఫయాజ్‌బాషకు ఆహ్వానపత్రిక అందచేస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూలై 29 ప్రభాతవార్త

ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి మంగళవారం తాడిపత్రి పట్టణంలోని వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి స్వగృహానికి చేరుకుని తన కుమారుడు ప్రణయ్‌రెడ్డి వివాహానికి హాజరు కావాలని ఆహ్వాన పత్రికను అందచేశారు. అలాగే వైసిపి సీనియర్ నాయకులు ఫయాజ్‌బాషను కలిసి తన కుమారుని వివాహానికి హాజరు కావాలని ఆయనకు ఆహ్వానపత్రిక అందచేశారు.

## పలు సమస్యలతో సర్వసభ్య సమావేశం



మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అమడగూరు, జూలై 29 ప్రభాతవార్త

అమడుగూరు మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయయంలో ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి కొంతమంది అధికారులు హాజరు కాకపోవడంతో వివిధ సమస్యలు పెండింగ్‌లో వున్నట్లు ఆయా శాఖల అధికారులు తెలిపారు. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్ సరఫరా సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని అలాగే ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు సరైన భోజనం అందించడం లేదని వివిధ పంచాయతీ సర్పంచులు, ఎంపిటిసిలు సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా పంచాయతీలోని సచివాలయ సిబ్బంది నూతనంగా హాజరైన ప్రతి ఒక్కరూ తమ యొక్క బాధ్యతలు పార్టీలకు అతీతంగా అందరికీ తగు న్యాయం చేయాలని సర్వసభ్య సమావేశంలో పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులును గౌరవించాలని పంచాయతీ కార్యదర్శులకు మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మండల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు ఏక పక్షంగా నడుచుకుంటూ మంచి పేరు తీసుకురావాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రామనాథ్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్, ఎంఇఒ జిలాన్‌బాష, ఏపిఎం భారతి, ఏపిఓ మధుసూదన్‌రెడ్డి, వ్యసాయాధికారి వెంకటరమణాచారి, వైద్యాధికారి అపర్ణ, ఎంపిటిసిలు పెద్దపయ్య, నాగరాజు, శ్రీరాములు, నారాయణస్వామి, సూర్యనారాయణరెడ్డి, సర్పంచులు సరస్వతి శంకర్, ఆదినారాయణ, సురేం దర్‌రెడ్డి, హాస్టల్ వార్డెన్ రవీంద్రా రెడ్డి, హౌసింగ్ ఏఇ శివకుమార్, పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, మమత, నరేంద్ర, నాగరాజు, భాస్కర, శ్రీనివాసులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మట్కా బీటర్ అరెస్ట్ - రూ.11,150 స్వాధీనం

పెద్దవడుగూరు, జూలై 29 ప్రభాతవార్త



అదుపులోకి తీసుకున్న మట్కా బీటర్‌ను చూపుతున్న ఎస్ఐ

పెద్దవడుగూరు మండల కేంద్రంలోని నేసే కాలనీ సమీపంలో మట్కా నిర్వహిస్తున్న రాము అనే వ్యక్తిని మంగళవారం అరెస్ట్ చేసి నట్లు ఎస్ఐ ఆంజనేయులు తెలిపా రు. మట్కా నిర్వహిస్తున్నా డన్న సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడులు జరిపి మట్కా రాస్తున్న రామును అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 11,150 రూపాయల నగదుతో పాటు మట్కా చీటీలను స్వాధీనం చేసుకొని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామాల్లో ఎక్కడైనా మట్కా, పేకాట వంటి అసాంఘిక కార్యకలా పాలు జరిగితే 9440796826కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు.

## రీకాలింగ్ చంద్రబాబు కార్యక్రమంలో పాల్గొన్న రూపాయి డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూలై 29 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ అనిల్‌కుమార్‌రెడ్డి

అధికారం కోసం అలవికాని హామీలు ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని రూపాయి డాక్టర్ చామల అనిలకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం తాడిపత్రి పట్టణంలోని పలు ప్రాంతాల్లో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ప్రజలతో ప్రస్తుత ప్రభుత్వం పథకాలు అమలు చేస్తున్న విధానం, అమలు చేస్తున్న పథకాలు వంటి వివరాలను వారితో అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పార్టీ కులం మతం వంటి వివక్షతలను చూడకుండా పథకాలను అమలు చేసిన విధానాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపప్పూరు మండల వైసిపి నాయకుడు గుత్తి వెంకటరాఘవరెడ్డి, గజ్జల నరేష్ అలియాస్ భయంకర్‌లతో పాటు పలువురు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 16వవార్డులో సుపరిపాలనలో తొలి అడుగు

తాడిపత్రిటౌన్, జూలై 29 ప్రభాతవార్త



పథకాల గురించి వివరిస్తున్న నాయకులు

పట్టణంలోని 16వవార్డులో మంగళవారం ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు సుపరిపాల నలో తొలి అడుగు ఇంటింటికి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించడం జరిగింది. అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, పెంచిన పెన్షన్ల పంపిణీ, దీపం పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ, తల్లికి వందనం వంటి పథకాల అమలు గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ వారధి అరుణ్, 209 బూత్ ఇన్‌చార్జ్ వసంతగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నాయకుల ఆధ్వర్యంలో రీ కాల్ మేనిఫెస్టో కార్యక్రమం

యాడికి, జూలై 29 ప్రభాతవార్త



మేనిఫెస్టో రీకాల్ గురించి ప్రజలకు వివరిస్తున్న వెంకటరామిరెడి

మండలంలోని తూట్రాళ్లపల్లి గ్రామ సర్పంచు సంజీవరాయుడు, వైకాపా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భోగాలగట్ట గ్రామంలో రీ కాల్ మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సందర్భంలో చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వాటి అమలు తీరు గురించి ప్రజలకు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కేశవరెడ్డి, ముత్యాలరెడ్డి, రామచంద్రారెడ్డి, నారాయణరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, గుర్రప్ప, రామాంజ నేయులు, రంగస్వామి, వెన్నపూస నాగేంద్రరెడ్డి, ప్రతాప్, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కిందపడి యువకుడు మృతి

తాడిపత్రిటౌన్, జూలై 29 ప్రభాతవార్త



మృతి చెందిన వినోద్ కుమార్

ట్రాక్టర్‌లో వెళుతూ అదుపుతప్పి కిందపడిన సంఘటనలో తాడిపత్రి మండలం ఆలూరుకు చెందిన వినోద్ కుమార్ (26) మృతి చెందాడు. వివరాలు ఇలా వున్నాం యి. వినోద కుమార్ మంగళవారం ఉదయం తన గ్రామంలో ట్రాక్టర్‌లో వెళుతుండగా ట్రాక్టర్ మట్టి కుప్పని ఎక్కడంతో ట్రాక్టర్ అదుపు తప్పి కింద పడింది. ఈ సంఘటనలో వినోద్‌కుమార్ ట్రాక్టర్ కింద పడి తీవ్రంగా గాయ ాపడ్డాడు. గాయపడిన వినోద్‌కుమార్‌ను తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స చేయించి అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తీసుకెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**CHANGE OF NAME**

I, VELIDANDLA ROSHAN SAHIB (old Name) C/O BANDAGIRI SAHEB, R/o# 3-108, WEVERS COLONY, ITIKALAPALLE, SRI VENKATESWARA PURAM, ANANTAPURAMU Dist, A.P PIN: 515003, I changed my name VELIDANDLA ROSHAN SAHIB (Old Name) TO VELIDANDLA ROSHAN SAHEB (New name) Hence forth I am being Called as VELIDANDLA ROSHAN SAHEB for all purpose.

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No | **197 to 203/General Funds / 15th FC/2025-26/TO** |
| 2. | Scope of work | Providing of LED rope lights and Serial sets Supply of Desktop and printers and Drilling of bore wells and Construction of footpaths in Anantapuramu Municipal Corporation |
| 3. | No. of Works | **08 Nos.** |
| 4. | Estimate Cost | **Rs. 3.50 to 64.53 Lakhs** |

**Note :** The details of tender may be seen on e - procurement market Place available @ ***https://tender.apeprocurement.gov.in***

**sd/- Commissioner, Municipal Corporation, Anantapuramu**

# ప్రజా రంజకంగా చంద్రన్న పాలన

## - సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పంట చేలో కూలీలతో ముచ్చటిస్తున్న ఎమ్మెల్యే



సింగిలో విండో అధ్యక్షుడు శివారెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, జూలై 29, ప్రభాతవార్త : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో అన్ని వర్గాల ప్రజలు నచ్చే, మెచ్చే విదంగా రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగుతోందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అన్నారు. మండలంలోని అల్లాపల్లి పంచాయితీ ఉగ్గిరెడ్డిపల్లిలో మంగళవారం సుపరిపాలన తొలిఅడుగు ఇంటింటికి కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే ప్రతి ఇంటికి తిరిగి సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన సమ స్య లను పరిష్కరించారు. వ్యవసాయ కూలీలతో కలసి రాగిపంటను కోశారు. రాగి విశిష్టతను తెలియచేశారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ..కూటమి పాలనపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నా రు. గత వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడిందని, కూటమి అధికార ంలోకి రాగానే పింఛన్లు, తల్లికివందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు పథ కాలు అమలు చాలా బాగుందన్నారు. త్వరలోనే మహి ళలకు రాష్ట్ర వ్యాప్తం గా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. అన్నదాత సుఖీ భవ నిధులు రూ 7 వేలు ప్రతి రైతన్న ఖాతాకు నగదును మల్లించి వారికి తోడుగా ఉంటా మన్నారు. మేనిఫే స్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు పరిచి పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. సంపద సృష్టించి సంపదను పంచ గల సమర్థుడు చంద్రన్న అన్నారు. అయన దృష్టంతా 2040పై ఉందన్నా రు. దేశంలోనే ఏపిని ఆదర్శంగా తయారు చేస్తారని స్పష్టం చేశారు. అనంతరం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘు నాథరె డ్డితో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి అల్లా పల్లిలో పిఏసిఎస్ ఛైర్మెన్ శివారెడ్డి ప్రమాణ స్వీకారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పీటిసి సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, సింగిల్ విండో అ ధ్యక్షుడు తుమ్మల మహబూబ్ బాష, డైరక్టర్ ముసల్‌రెడ్డి, గొర్ల శంకర య్య, నాయకులు డాక్టర్ జాకీర్ అహ్మద్, జివి ఆదినారాయణ, నిజాం, బూ దిలి ఓబుళరెడ్డి, చన్నకేశవులు, సంగాల శ్రీనివాసులు, బాలక్రిష్ణారెడ్డి, రాజా రెడ్డి, బాబురెడ్డి, ఇర్షాద్, జయచంద్రారెడ్డి, షమూన్, తెలుగు యువత వీరా రెడ్డి, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# నిర్ధేశిత పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలుపుకోండి - జిల్లా ఎస్పీ



హెల్మెట్స్ వి లాక్ లను పంపిణీ చేస్తున్న ఎస్పి

అనంతపురం కలెక్టరేట్ జూలై 29 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి అనంతపురం డిస్కవరీ సహకారంతో పోలీసు సిబ్బంది కోసం హెల్మెట్ బ్యాంకును మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ పి జగదీష్ ప్రారంభించారు ఇందులో భాగంగా... ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బంది కోసం 40 హెల్మెట్లు, 14 వెహికల్ వీల్ లాక్‌లను వితరణగా అందజేసిన అనంతపురం డిస్కవరీ నిర్వాహకులు అనిల్ ను జిల్లా ఎస్పీ అభినందించారు. అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో హెల్మెట్ బ్యాంకులను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఇదివరకే స్థానిక మహిళా పోలీసు స్టేషన్ మరియు త్రీటౌన్ పోలీసు స్టేషన్లలో వితరణగా హెల్మెట్ బ్యాంకుల ఏర్పాటుకు డిస్కవరీ అనంతపురం ముందుకు వచ్చారన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో హెల్మెట్ ధరింపు కీలకమని ఎన్ఫోర్స్మెంటు వర్క్ నిర్వహించే పోలీసులు ప్రజల్లో అవగాహన తెస్తున్నాం ని... పోలీసులు చేస్తున్న కృషికి స్వచ్ఛంధ సంస్థలు గుర్తించి వితరణగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు. వీటితో పాటు కొత్తగా 14 వెహికల్ వీల్ లాక్స్ అందజేయడం జరిగింది. ప్రజలకు అసౌక ర్యం కల్గించే విధంగాను మరియు వాహనాల రాకపోకలకు ఆటంకం కల్గించే కార్లు, తదితర నాలుగు చక్రాల వాహనాలపై ఈ లాక్స్ ను ఉపయోగించి ఫైన్స్ విధించనున్నారు ఈ కార్యక్రమంలో డిస్కవరీ అనంత పురం నిర్వాహకులు అనిల్ కుమార్, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాస రావు, ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పివికెకే ఐటీ సివిల్ విద్యార్థులకు ప్రఖ్యాత నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీలో ఉద్యోగాలు



ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో పివికెకే కళాశాల ఛైర్మన్ పల్లె కృష్ణ కిషోర్, కళాశాల యజమాన్య ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి తదితరులు

అనంతపురం, జూలై 29 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురంలోని పివికెకే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సివిల్ విభాగానికి చెందిన ఆరుగురు విద్యార్థులు ప్రఖ్యాత నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు పొందారు. కంపెనీ నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్మెంట్ ద్వారా వీరు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ డా. బండి రమేష్ బాబు మాట్లాడుతూ... విద్యార్థులు గ్రాడ్యుయేట్ ట్రైనీ ఇంజినీర్ల హోదాలో దేశవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల్లో పనిచేసే అవకాశాన్ని పొందారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం రూ. 4.5 లక్షలు ఇవ్వబడుతుందన్నారు. అంతేకాకుండా, ఆహారం, వసతి వంటి సదుపాయాలను కూడా కంపెనీ కల్పిస్తుందని వివరించారు. ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్థులు ఆన్‌లైన్ పరీక్ష, టెక్నికల్ ఇంట ర్వ్యూ, హెచ్.ఆర్ ఇంటర్వ్యూలు ఎదుర్కొన్నారు. ఈ ప్రక్రియను హెచ్.ఆర్ మేనేజర్ విష్ణు ప్రసాద్ నడిపారు. నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ దేశంలోనే అగ్రగామి సివిల్ నిర్మాణ సంస్థల్లో ఒకటిగా పేరుగాంచింది. బ్రిడ్జులు, హైవేలు, మల్టీస్టోరీ భవనాలు, వాటర్ ప్రాజెక్టులు వంటి అనేక రంగాల్లో తమ ప్రాజెక్టుల ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడుతోంది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డా. కిషోర్ పల్లె, యాజమాన్య ప్రతి నిధి శ్రీకాంత్ రెడ్డి, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా. భాను కిరణ్ విద్యార్థులను అభినందిం చారు. విద్యార్థుల ప్రతిభను ప్రపంచ స్థాయిలో వెలుగులోకి తేవడమే తమ లక్ష్యమని వారు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సంస్థలతో ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల్లో నైపుణ్యా లను పెంపొందించేందుకు ఇండస్ట్రీ ఓరియెంటెడ్ శిక్షణలు, సర్టిఫికేషన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రజలతో ముఖాముఖి రచ్చబండ కార్యక్రమంలో పలు సమస్యలపై ఆరా

## ఆర్థిక సంక్షోభం ఉన్న ప్రతి హామీని నెరవేరుస్తున్నాం - బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

రొద్దం. జూలై 29 ప్రభాతవార్త.

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నల్లూరు పంచాయతీ కల్లుకుంట గ్రామం లో బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత రచ్చబండ కార్యక్రమంలో ప్రజలతో ముఖాముఖి కార్యక్ర మంలో పాల్గొన్నారు. ముందుగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితకు మండల కేంద్రమైన రొద్దంలో దాదాపు 200 బైకుల ర్యాలీతో స్వాగతం పలికారు అనంతరం కల్లుకుంట గ్రామంలో రచ్చబండ కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు చేరుతున్నాయి లేదా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికా రుల సమక్షంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను తెలియజేయాలని ప్రజలను కోరగా ప్రజలు తాగునీరు డ్రైనేజీలు రోడ్లు స్మశానాలు కాజ్వేలు ఆరోగ్య సమస్యలు పెన్షన్లు ప్రభుత్వ ఇండ్లు తల్లికి వందనం భూ సమస్యలు పలు సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లగా బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత ప్రజలతో మమేకమై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అర్హులైన లబ్దరులకు సంక్షేమ పథకాలు చేరుతున్నా యని అలా ఎవరైనా అర్హులై పథకాలు రానీడల అధికార దృష్టికి తీసుకు వెళ్లాలని వెంటనే సమస్యలు పరిష్కరించాలని అధికారులను ఆదేశించడం జరిగింది రచ్చబండ కార్యక్రవ ంలో మంత్రి సవిత పలు సమస్యలను విన్నాక రాబోవు రోజుల్లో మీ సమస్యలను తీర్చే విధంగా ప్రణాళికలను తయారుచేసి ఆయా సమస్యలను తీరుస్తానని తెలియజేసింది ఈ కార్యక్రమంలో నరహరి చిన్న ప్పయ్య మాధవ నాయుడు చంద్రమోళి వెంకట్రామిరెడ్డి టైలర్ ఆంజనేయులు యు నరసింహులు శ్రీనాథ్ అశ్వర్థ నారాయణ ఈసీ హరీష్ వీరాంజనేయులు తిరుపాల్ నాయుడు వి చంద్రశేఖర్ గోపాల్ హనుమంతరాయుడు సిద్ధన్న లింగప్ప నాగరాజు ఉమాశంకర్ ఆదిశేషు చంద్రశేఖర్ రుద్ర ప్రసాద్ సురేష్ అధికారులు పోలీస్ సిబ్బంది ఫీల్ అసిస్టెంట్లు డీలర్లు యానిమేటర్లు పంచాయతీ కైనర్లు బూత్ కన్వీనర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రజలు అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ పనులు ..

## అక్రమ కట్టడాలు స్వచ్ఛందంగా తొలగించు కుంటున్న భవన యజమానులు

## కోర్టు స్టే తో తొలగింపుకు మరికొంత గడువు కోరిన యజమానులు - పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ



ప్రొక్లై న్ యంత్రాల సహాయంతో అక్రమ కట్టడాలు తొలగిస్తున్న దృశ్యం



ప్రొక్లై న్ యంత్రాల సహాయంతో అక్రమ కట్టడాలు తొలగిస్తున్న దృశ్యం



పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ

కొత్తచెరువు జులై 29 ప్రభాతవార్త.

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలు గురికావడంతో ప్రజల అభీష్టం మేరకు రోడ్డు విస్తరణ పనులు లో భాగంగా అక్రమ కట్టడ నిర్మాణాలు తొలగింపు చర్యలు చేపట్టడం జరిగిందని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. కొత్తచెరువు మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో ఆర్ అండ్ బి స్థలాలు, రహదారులపై అక్రమ కట్టడాలు మూడవరోజు తొలగింపుల చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశాల మేరకు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ ప్రత్యేక దృష్టి సారించి అక్రమ కట్టడాల నిర్మాణాలను సోమవారం అర్ధరాత్రి రెండు గంటల సమయంలో రెవిన్యూ ,విద్యుత్తు ,గ్రామపంచాయతీ ,ఆర్ అండ్ బి తదితర అధికారులను సమన్వయం చేసు కొని రెండు ప్రొక్లైన్స్ యంత్రాలు సహాయంతో సూర్య కాంప్లెక్స్ భవన సముదా యంను ఉదయం 11 గంటలు కి పూర్తిగా తొలగింపు ప్రక్రియ చేపట్టారు . అలాగే ధర్మవరం రోడ్డు వైపు ఆక్రమణలకు గురైన భవన సముదాయ యజమానులు అధిక శాతం స్వచ్ఛందంగా తొలగింపు చర్యలు చేపట్టారు.మరి కొంతమంది భ వన సముదాయ యజమానులు కోర్టు స్టేతో మరికొంత సమయం కోరినట్లు తెలుసుకున్నది. ఏది ఏమైనాప్పటికీ కొత్తచెరువు లో రోడ్డు విస్తరణ పనులు కొత్తచెరువు అభివృద్ధికి ఒక దిక్సూచి గా మారిందని పలువురు అభిప్రాయపడుతున్నారు. దాదాపు 30 సంవత్సరాలు పైబడి న ఏ ఒక్క రాజకీయ పార్టీ నాయకులు కూడా రోడ్డు విస్తరణ పనులు పై ఎలాంటి చొరవ చూపక నిర్లక్ష్యం చేశారు. ఎట్టకేలకు గ్రామ ప్రజలు ప్రత్యేక చొరవతో జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ కి శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రానికి కేంద్ర బిందువుగా మారిన కొత్తచెరువు ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయాలంటే అక్రమ కట్టడాలు తొలగించి రోడ్డు విస్తరణ పనులు చేయాల్సిందే అని జిల్లా కలెక్టర్ నీ పలు మార్లు లు పలువురు నేతలు కోరడం జరిగింది. రోడ్డు విస్తరణ పనులు కొనసాగు తున్నడం తో కొంతమంది అక్రమ నిర్మాణాలు తొలగింపులో భవన సముదాయ యజమానులకు నష్టం వాటిల్లినప్పటి కీ , అక్రమ కట్టడాల తొలగింపులు కొత్తచెరువు గ్రామ అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని చాలామంది ప్రజలు అక్రమాల తొలగింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే రహదారుల అక్రమణ ల తొలగింపు ప్రక్రియ దాదాపు 50 శాతం పైగా పూర్తి కావడం జరిగింది. మిగిలిన అక్రమ కట్టడాలు , నిర్మాణాలను సత్వరం తొలగించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. అక్రమ అక్రమ కట్టడాలు తొలగింపు పూర్తి చేసి రోడ్డు విస్తరణ పనులు చేపడి తే కొత్తచెరువు గ్రామం కి ఒక నూతన శోభను సంతరించుకుంటుంది అనీ గ్రామ ప్రజలు అభిప్రాయపడుతున్నారు ఆర్డీవో సువర్ణ కి పలువురు గ్రామ ప్రజలు మంగళవారం కలిసి మేడం .. ఇంతవరకు ఏ అధికారి కూడా ఇంత ధైర్యంతో ముందుకు రాలేదు మేడం మీరు కలెక్టర్ ఆదేశాల మేరకు కొత్తచెరువు లోనే తి ష్ట వేసి మూడు రోజులు పాటు రాత్రింబవళ్లు అక్రమ కట్టడాల తొలగింపు లో నిమగ్నమయ్యారు కొత్తచెరువు గ్రామం అభివృద్ధి పట్ల మీకు ఉన్న నిజాయితీని నిబద్ధతకి అభినందనలు తెలియ జేస్తున్నా మన్నారు పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ. మాట్లాడుతూ .. కొత్తచెరువు గ్రామ ప్రజలు అభీష్టం వారి కోరిక మేరకే అక్రమ కట్టడాల తొలగింపు లు జరుగు తున్నాయన్నారు త్వరలో రోడ్డు విస్తరణ పనులు పూర్తయిన అనంతరం కొత్తచెరువు ఎంతో అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రాయదుర్గం అభివృద్ధికి అసలైన చిరునామాగా మారుస్తా



ఓబులాపురం గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ



మలపనగుడి గ్రామంలో ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే కాలవ

డి.హిరెహాళ్ జూలై 29 ప్రభాతవార్త

ఓబుళాపురం సభలో ప్రభుత్వ విప్ కాలవ. రాయదుర్గాన్ని భవిష్యత్తులో అభివృద్ధికి అసలైన చిరునామాగా మారుస్తానని ప్రభు త్వ విప్ కాలవ శ్రీనివాసు లు స్పష్టం చేశారు. మంగళవారం డి. హిరెహాళ్ మండలం మలప నగుడి, ఓబుళాపురం గ్రామాల్లో ఆయన మండల కన్వీనర్ పార్థీలు మోహన్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పోరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమ ంతరెడ్డిలతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయదుర్గం నియోజ కవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం, అవస రమైన నీరు, ముడిసరుకు అందుబాటులో ఉన్నాయన్నారు. తుంగ భద్ర ప్రాజెక్టు నుంచి అనంతపురం జిల్లాకు నీటిని తీసుకొచ్చి తుంగ భద్ర ఎగువ కాలువ ఈ నియోజకవర్గం నుంచి వెళుతుందన్నారు. ఉంతకల్లు ప్రాంతంలో ప్రత్యేక రిజర్వాయర్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదించామన్నారు. ముఖ్యంగా ఐరన్ ఓర్ అధికంగా లభిస్తున్న ఈ ప్రాంతంలో ఉక్కు పరిశ్రమల ఏర్పాటు వల్ల ఇక్కడి ప్రజలకు జీవనోపాధి అవకాశాలు మెరుగవుతా యన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో ఇదివరలోని చర్చలు జరిపామన్నారు. బళ్ళారి ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు పారిశ్రామికవేత్తలు పరిశ్రమల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారన్నారు. డీ. హీరేహాల్ మండలంలో పరిశ్రమల ఏర్పాటుకు కొందరు ముందుకొచ్చారన్నారు. ముఖ్యంగా సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చాలా కంపెనీలు భూసేకరన పనులు చేపట్టాయన్నారు. ఈ ప్రాంతంలో మూడు వేల ఎకరాల్లో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయా లని ముఖ్యమంత్రికి విన్నవిం చామన్నారు. జిల్లా కలెక్టర్ సహకారంతో సాధ్య సాధ్యాలపై ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. 2014 19 మధ్యకాలంలోనే ఈ నియోజ కవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించి కొన్నింటిని ఆచరణలో చేపట్టామన్నారు. ముఖ్యంగా భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు కృష్ణా జలాల తరలింపు కోసం రూ.968 కోట్లతో అప్పట్లో నే 30 పనులు పూర్తి చేశామన్నారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ ప్రాజెక్టును పూర్తిగా విస్మరించిందని ధ్వజమెత్తారు. ఐదేళ్ల పాలనలో కనీసం తట్టెడు మట్టికూడా ఎత్తిపోయలేదని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే కూటమి ప్రభుత్వం ఆగిపోయిన పనులను తిరిగి ప్రారంభించిం దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేమకల్లు పర్యట నలో ఇచ్చిన హామీలన్నీ దశల వారీగా మంజూరు చేయించుకోవడానికి ప్రయ త్నం చేస్తున్నామన్నారు. విరివిగా పరిశ్రమల ఏర్పాటుతో పాటు సాగునీ టికి ప్రతిపాదించిన 36 సి ప్యాకేజ్ తో పాటు మాల్యం బ్రాంచ్ కెనాల్, బి టి పి కాలువ పనులు పూర్తి చేసుకోగలిగితే సాగు తాగునీటికి పరిష్కారం లభిస్తు ందన్నారు. పారిశ్రామికవేత్తలతో పరిశ్రమలు ఏర్పాటు చేయించగలిగితే ఈ ప్రాంత ప్రజలకు ఉపాధితో పాటు తలసరి ఆదాయం పెరుగుతుం దన్నారు. దానివల్ల ఈ ప్రాంత అభివృద్ధి చెందుతుందన్నారు. కాలవ శ్రీనివా సులు ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన రోజుల్లో నియోజకవర్గం ఈ విధంగా అభివృద్ధి జరిగిందని తరతరాల ప్రజలు గుర్తించుకోవాలన్నదే తమ లక్ష్యం మని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ మోహన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగల్లీ రాజు, తాయప్ప, వెంకటేశులు, బసవరాజు, రాజు,సోమన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు. హామీలను నెరవేర్చే శక్తి పసుపు జెండాకే ఉంది.

ఎమ్మెల్యే కాలవ. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే శక్తి పసుపు జెండాకే ఉందని మండలంలోని మలపన గుడి గ్రామ సభలో ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయ న ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ... ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం 90 శాతం అమల్లో పెట్టగలిగిం దన్నారు. తొలి ఏడాదిలోని పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, ఏడాదికి మూ డు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఆర్థిక చేయూతతో పాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత రవాణ సౌకర్యం కల్పించబోతున్నట్టు వెల్లడించారు. 18 సంవత్సరాలు నిండిన వారికి నెలకు రూ.1500 ఇస్తామ న్న హామీ అమలుపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు చేస్తున్నా నన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా, సంతో షంగా జీవించాలనీ, పేదరికం నుంచి బయటకు రావాలన్న సంకల్పంతోనే చంద్రబాబు నిరంతరం శ్రమిస్తు న్నారు. ప్రజల కోసం అనునిత్యం పాటు పడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా తమ ఆశీర్వాదం అందించాలని కోరారు. మలపనగుడి గ్రామం తనకు ఎంతో ప్రత్యేకమైనదని కాలవ వెల్లడించారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా గ్రామానికి వచ్చినప్పుడు రోడ్డు వేస్తే ఓట్లు వేస్తామని గ్రామ ప్రజలు అడిగారన్నారు. ప్రజలకు ఆనాడు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేశానని సూచించారు. గవి సిద్దేశ్వరానికి కూడా రోడ్డు వేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్తులు కలిగినట్లు త్వరలో బస్సు సౌకర్యం కూడా కల్పిస్తామ న్నారు. అటవీశాఖ ఐపీ నెంబర్ లపై రైతు భూములు ఉండటంతో అమ్ముకోవడానికి, తమవని చెప్పుకోవడానికి కూడా ఇబ్బందిగా ఉందని రైతు లు తమ దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ అంశాన్ని రెవెన్యూ శాఖ మంత్రి తోపాటు ఉన్నతాధికారులతో చర్చించానన్నారు. త్వరలో ఈ సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. మలపనగుడి గ్రామంతో తనకు అవినాభావ సంబంధం ఉందన్నారు. నియోజకవర్గంలో ఒకటవ నెంబరు పోలింగ్ స్టేషన్ ఈ గ్రామంలోని ఉండ టంతో గ్రామాన్ని కూడా అభివృ ద్ధిలో నెంబర్ వన్ గా చూడాలనుకుం టున్నానన్నారు. ఇక్కడ వారు ఏమీ అడిగినా కాదనకుండా చేస్తున్నామని తెలియజేశారు. వెనుకబాటు నుండి ప్రగతి పథం లో నడిపించడానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్ ఇంఛార్జీ తలారి గంగాధర్ , గ్రామ సర్పంచు రుద్రేశ్, ఎంపీటీసీ వండి మల్లికార్జున, గ్రామ కమిటీ అధ్యక్షులు తాయప్ప, సెట్టు విజ య్ కుమార్, రాజశేఖర్, శ్రీ రాములు, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ రామాం జనేయులు, లాయర్ రామకృష్ణ, లాయర్ పంపాపతి, మాజీ మం డల కన్వీనర్ మాకాశి వెంకటేశులు, తెదేపా నాయకులు నారాయణస్వామి, మాజీ ఎంపీటీసీ వెంకటేశులు, బి బి ఆర్, మాజీ సర్పంచ్ వెంకటేశులు, మాజీ ఎంపీటీసీ రాజు, సోమన్న గౌడ్, దుర్గయ్య, నర్సింగ్ నాయక్, తిమ్మయ్య, గోవిందా, శ్రీనివాసులు, రాజు, సింగిల్ విండో అధ్యక్షులు మల్లికార్జునరెడ్డి, మల్లికార్జున్ గౌడ్, కుమ్మరి నీలప్ప, ఫోటో శ్రీనివాసులు, నల్లయ్య, బసవరాజు, భీమలింగ, శంకర్, బించే బసప్ప, బీరకొండ తిప్పేస్వామి, శంకరప్ప, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# చదువు కోసం పాట్లు - ప్రాణాలతో ఫీట్లు



హార్వెస్టర్‌పైన పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు

వజ్రకరూరు జులై 29 ప్రభాతవార్త

బడికి బడికి వెళ్లి చదువుకోవాలని తపనలో విద్యార్థులు వారి ప్రాణా లను సైతం ఫణంగా పెడుతున్న ఘటన బుధ వారం మండలంలోని గంజిగుంట గ్రామంలో చోటు చేసుకుంది. గంజికుంట గ్రామం నుండి సుమారు మూడు కిలోమీ టర్లు దూరం ఉన్న వజ్రకరూరు లోని ఆదర్శ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకోడానికి విద్యార్థులు అనునిత్యం ప్రయాణం సాగిస్తుంటారు ఈ గ్రామం మీదుగానే తట్రకల్లు, ఎన్ ఎన్ పీ తాండ, పందికుంట గ్రామాల విద్యార్థులు కూడా పాఠశాలకు చదువుకోవడానికి వెళుతుంటారు. ఈ గ్రామాలకు ఎటువంటి బస్సు సౌకర్యం లేదు. రైతు కుటుంబాలకు చెందిన విద్యార్థులు అవడం, వారి తల్లిదండ్రులు పనులకు వెళుతుండడంతో నిత్యం ఆటోలలో డబ్బులు చెల్లించలేక, బైకుల్లో ఎవరినైనా లిఫ్ట్ అడుగుతూ, నడుచుకుంటూ స్కూళ్లకు వెళుతుంటారు. అందులో భాగంగానే బుధవారం హార్వెస్టర్ పైన విద్యార్థులు పాఠశాలకు చేరుకోవడం చూసిన పలువురు భయోంధళనకు గురి అయ్యారు. కొందరు వీడియో తీసి సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడంతో విషయం వైరల్ గా మారింది.

# అన్నదాత కళ్ళల్లో ఆనందం చూస్తున్నాం

## - కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

గుంతకల్లు, జూలై 29 ప్రభాతవార్త

సకాలంలో కురిసిన వర్షాలకు అన్నదాత కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు. రైతుల పక్షపాతిగా కూటమి ప్రభుత్వం ముందుకెళుతోందన్నారు. మంగళవారం మండలంలోని కసాపురం వద్ద హంద్రీనీవా కాలువ తూము నుండి నియోజకవర్గ పరిధిలోని పాత కొత్తచెరువు, వైటి చెరువు, గుత్తి చెరువులకు ఆయన నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 3,800 కోట్లు వెచ్చించి కేవలం మూడు నెలల్లోనే కాలువ విస్తరణ పనులు పూర్తి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. 1600 క్యూసెక్కుల నీటి సామర్థం వున్న కాలువను 2,600 క్యూసెక్కులకు పెంచామన్నారు. భవిష్యత్తులో 3వేల క్యూసెక్కులకు పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు కాలువ విస్తరణ పనులను పూర్తి చేశారన్నారు. చివరి ఆయకట్టు దాకా నీళ్లు అందిస్తా మన్నా రు. అలాగే రాగులపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుండి నియోజకవ ర్గంలోని 12 చెరువులకు నీళ్లు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, నాయకులు రామన్నచౌదరి, తలారి మస్తానప్ప, ఆమ్లెట్ మస్తాన్‌యా దవ్, యుగంధర్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డిని కలిసిన జిల్లా వైఎస్సార్సీపీ నేతలు



వైయస్ జగన్ మోహన్ రెడ్డి తో జిల్లా వైఎస్ఆర్సిపి నేతలు

శింగనమల జులై 29 (ప్రభాతవార్త)

తాడేపల్లిలోని వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవా రం వైఎస్సా ర్‌సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులతో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సా ర్సీపీ అధ్యక్షులు శ్రీ వైయస్ జగన్ మో హన్ రెడ్డి సమావేశం నిర్వ హిం చారు. సమావేశానంతరం మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డిని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఎన్నారై వింగ్ కోఆర్డినేటర్ ఆలూరు సాంబ శివారెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మాజీమంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్. మర్యాదపూర్వకంగా కలిసి ప్రస్తుత జిల్లాలోని రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

# నల్లాని రాజేశ్వరికి డాక్టరేట్ ప్రదానం..



నల్లాని రాజేశ్వరి

అనంతపురము, జూలై 29 ప్రభాతవార్త బ్యూరో

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నల్లాని రాజేశ్వరికి వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. విభాగాధిపతి ప్రొఫెసర్ జి.వి. రమణ మార్గదర్శకత్వంలో రాజేశ్వరి పరిశోధన పూర్తి చేశారు. "అనంతపురం జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ సమస్యలు, సవాళ్లు ఒక అధ్య యనం" అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ మేరకు వర్సిటీ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రముఖ విద్యా వేత్త, సామాజిక కార్యకర్త, రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరి తన పరిశోధన గ్రంథంలో పలు కీలక సూచనలు చేశారు. బాలకా ర్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణ సామాజికబాధ్యత అని రాజేశ్వరి పేర్కొ న్నారు. తన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవి ద్యాలయానికి, పి.హెచ్డి. గైడ్ ప్రొఫెసర్ జి.వి రమణకు, పరిశోధన, అభివృద్ధి విభాగం డీన్ కు, పరిశోధనలో సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా బాలల సంక్షేమ సమితి (సి.డబ్ల్యు.సి) ఛైర్ పర్సన్ గా 2018-21 కాలంలో నల్లాని విశేష సేవలందిం చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యాహక్కుచట్టం పటిష్ట అమలుకు రాష్ట్ర ప్రభుత్వ సలహామండలి సభ్యురాలిగా కీలక సేవలందించారు. మూడు దశాబ్దాలకు పైగా విద్య, సాహిత్య, సామాజిక సేవారంగాల్లో కృషి చేస్తూ, ఎం.ఎ., బి. ఎడ్., పిజిడిసిఎ., పూర్తిచేసిన రాజేశ్వరికి డాక్టరేట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.